teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 170 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 16 అక్టోబర్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.


## ఇండియన్ నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటుపై అపోహలద్దు

**కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్**



వికారాబాద్ జిల్లా, అక్టోబర్ 15 (తీన్మార్ న్యూస్): తెలంగాణలోని వికారాబాద్ జిల్లా పూడూరు మండలం దామగుండం అడవిలో ఇండియన్ నేవీ రాడార్ స్టేషన్ (వీఎల్ఎఫ్) ఏర్పాటుపై అపోహలు వద్దని అన్నారు కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్. మంగళవారం (అక్టోబర్ 15) రాజ్ నాథ్ సింగ్ నేవీ రాడర్ స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ రాజకీయాలు వేరు దేశ భద్రతవేరు. పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని

మిగతా 2 లో



## ఉపాధ్యాయుల పోస్టింగ్ ఉత్తర్వులు వాయిదా

**కౌన్సెలింగ్ తేదీని త్వరలో ప్రకటిస్తామని అధికారులు వెల్లడి**

తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 15 (తీన్మార్ న్యూస్): ఉపాధ్యాయులకు పోస్టింగ్ ఉత్తర్వులు వాయిదా పడింది. డీఎస్సీ 2024 ద్వారా ఉపాధ్యాయ నియామకాలు అందుకున్న పదివేల ఆరు మంది కొత్త టీచర్లకు మంగళవారం పోస్టింగ్ ఇవ్వనున్నామని విద్యాశాఖ అధికారులు ప్రకటించారు. దాంతో ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులంతా డీఈఓ

మిగతా 2 లో




# మహారాష్ట్ర, జార్ఖండ్‌లో మోగిన ఎన్నికల నగారా

- మహారాష్ట్రలో నవంబర్ 20న ఒకే విడతలో పోలింగ్
- జారఖండ్‌లో రెండు విడతల్లో నవంబర్ 13,20న ఎన్నికలు
- రెండు రాష్ట్రాల్లోనూ నవంబర్ 23న ఓట్ల లెక్కింపు
- ఉత్తరప్రదేశ్‌లో 9 అసెంబ్లీ స్థానాలకు 13న ఉప ఎన్నిక
- కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ వెల్లడి



**మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. మహారాష్ట్రలో నవంబర్ 20న ఒకే విడతలో పోలింగ్ జరుపనున్నట్టు సీఈసీ రాజీవ్ కుమార్ ప్రకటించారు.**

తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 15 (తీన్మార్ న్యూస్): నవంబర్ 23న ఫలితాలు ప్రకటిస్తారు. గెజిట్ నోటిఫికేషన్ అక్టోబర్ 22న వెలువడుతుంది. నామినేషన్ల

మిగతా 2 లో

## డీవోపీటీ ఆదేశాలను సవాల్ చేసిన ఐఏఎస్‌లకు నిరాశ

**తమ సొంత రాష్ట్రానికి వెళ్లాల్సిందేనని తీర్పు**

**క్యాట్ ఆదేశాలను సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్‌కు సన్నాహాలు**




**డీవోపీటీ ఆదేశాలను సవాల్ చేసిన ఐఏఎస్‌లకు కేంద్ర పరిపాలన ట్రిబ్యూనల్‌లో నిరాశ ఎదురైన విషయం తెలిసిందే. డీవోపీటీ ఆదేశాలపై స్టే ఇచ్చేందుకు నిరాకరించిన క్యాట్. డీవోపీటీ ఆదేశాల మేరకు ఐఏఎస్ లు తమ సొంత రాష్ట్రానికి వెళ్లాల్సిందేనని తీర్పు వెలువరించింది.**

న్యూ ఢిల్లీ, అక్టోబర్ 15 (తీన్మార్ న్యూస్): క్యాట్‌లో చుక్కెదురు కావడంతో ఐఏఎస్‌లు హైకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. క్యాట్ ఆదేశాలను సవాల్ చేస్తూ బుధవారం హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసేందుకు సిద్ధమైనట్లు సమాచారం. అయితే, ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో పని చేస్తోన్న ఐఏఎస్ అధికారులు 2024 అక్టోబర్ 16వ తేదీ లోపు సొంత కేడర్ స్టేట్‌లలో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. కానీ ఐఏఎస్‌లు డీవోపీటీ ఆర్డర్‌ను క్యాట్‌లో ఛాలెంజ్ చేయగా అక్కడ నిరాశ ఎదురైంది. దీంతో క్యాట్ తీర్పును హైకోర్టులో సవాల్ చేసి తీర్పు అనంతరం రిపోర్ట్ చేయాలా లేదా అనే దానిపై నిర్ణయం తీసుకోనున్నట్లు

మిగతా 2 లో



## గ్రూప్-1 పరీక్షలకు తొలిగిన అడ్డంకి

**ఈనెల 21 నుంచి యథావిధిగా మెయిన్స్ పరీక్షలు**

హైదరాబాద్, అక్టోబర్ 15 (తీన్మార్ న్యూస్): గ్రూప్-1 పరీక్షలకు అడ్డంకి తొలిగింది. గ్రూప్-1 నోటిఫికేషన్లను సవాల్ చేస్తూ పలువురు అభ్యర్థులు వేసిన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. ఈనెల 21 నుంచి యథావిధిగా మెయిన్స్ పరీక్షలు జరగనున్నాయి. గ్రూప్- ప్రిలిమ్స్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు నేడు తీర్పు వెలువరించింది. ప్రిలిమ్స్‌లో ఏడు ప్రశ్నలకు

మిగతా 2 లో

## కాంగ్రెస్ వచ్చాకే రాష్ట్రంలో కొలువుల జాతర మొదలు

**రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ (సీతక్క)**



హైదరాబాద్, అక్టోబర్ 15 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ అధికారంలో వచ్చిన తర్వాత రాష్ట్రంలో కొలువుల జాతరను స్టార్ట్‌చేసిందని మంత్రి సీతక్క తెలిపారు. మంగళవారం బంజారాహిల్స్‌లోని పంచాయతీ రాజ్ ఆఫీస్‌లో ఇటీవల నియమాక పత్రాలు అందుకున్న ఏఈఈల శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై

మిగతా 2 లో




## అంబేడ్కర్ ఓపెన్ వర్శిటీలో ప్రవేశాలకు గడువు పెంపు

హైదరాబాద్, అక్టోబర్ 15 (తీన్మార్ న్యూస్): అంబేడ్కర్ ఓపెన్ వర్శిటీలో డిగ్రీ/పీ.జీ కోర్సుల్లో చేరడానికి చివరి తేదిని అక్టోబర్ 30 వరకు పొడిగించినట్లు విశ్వవిద్యాలయ ఇంఛార్జ్ రిజిస్ట్రార్ ఇ సుధారాణి ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు

మిగతా 2 లో

## గురుకుల పాఠశాలల తాళాలు వేస్తే కేసులు నమోదు చేయండి

**పిల్లలను బయట ఉంచి తాళాలు వేయడం కరెక్ట్ కాదు**

**కలెక్టర్లను ఆదేశించిన మంత్రి పొన్నం ప్రభాకర్**



హైదరాబాద్, అక్టోబర్ 15 (తీన్మార్ న్యూస్): గురుకుల పాఠశాలల గేట్లకు తాళాలు వేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో 70 శాతం గురుకులాలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయని, గత ప్రభుత్వం కొన్నేండ్లుగా కిరాయిలు కట్టలేదని, ఇవి తాము అధికారంలోకి వచ్చిన తర్వాత బకాయిపడ్డ కిరాయిలు కాదని అన్నారు. ప్రభుత్వం వాటిని

మిగతా 2 లో



## మరో సారి ఢిల్లీ పర్యటనకు సీఎం రేవంత్‌రెడ్డి

**క్యాబినెట్ విస్తరణపై చర్చించే అవకాశాలు ఉన్నట్లు సమాచారం**



తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 15 (తీన్మార్ న్యూస్): తెలంగాణ క్యాబినెట్ విస్తరణపై ఎందరో ఆశలు పెట్టుకున్నారు. ఎప్పుడెప్పుడు విస్తరణ జరుగుతుందా, తమకు ఆమాత్య యోగం ఎప్పుడు దక్కుతుందా అని సీనియర్ ఎమ్మెల్యేలు వెయ్యికళ్లతో ఎదురుచూస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్లినప్పుడల్లా క్యాబినెట్ విస్తరణ ఖాయమనే ప్రచారం తెలంగాణాలో జరుగుతూ ఉంటుంది. ఈ క్రమంలో ఢిల్లీ నుంచి సీఎం రేవంత్‌రెడ్డికి

మిగతా 2 లో

## నేడు హైడ్రాపై బీఆర్ఎస్ కీలక సమావేశం

**ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం కానున్న కేటీఆర్**



హైదరాబాద్, అక్టోబర్ 15 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అస్సెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) పై బీఆర్ఎస్ రేపు కీలక సమావేశం నిర్వహిస్తోంది. ఈ మేరకు జీహెచ్ఎంసీ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశం కాబోతున్నారు. ఉదయం 10 గంటలకు తెలంగాణ భవన్ లో ఈ సమావేశం

మిగతా 2 లో



## సొంత పార్టీ పై ఎంపీ ధర్మపురి అరవింద్ విమర్శలు

**అధికారంలోకి వస్తే ఎవరిని తొక్కిపెట్టాలో మాకు తెలుసు**

**సంచలన వ్యాఖ్యలు చేసిన ఎంపీ అరవింద్**

నిజామాబాద్, అక్టోబర్ 15 (తీన్మార్ న్యూస్): సొంత పార్టీ పై నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ విమర్శలు చేశారు. తాజాగా ఆయన మీడియాతో మాట్లాడారు. ముఖ్యంగా జీహెచ్ఎంసీ ఎన్నికల్లో 48 సీట్లు గెలిచిన బీజేపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క సీటు ఎందుకు

మిగతా 2 లో



## గాంధీ ఆసుపత్రిలో ఐవీఎఫ్ కేంద్రం ప్రారంభం

**ఉస్మానియా ఆస్పత్రిలో కొత్త భవనం నిర్మిస్తామని హామీ**

**హెల్త్ మినిస్టర్ దామోదర రాజనర్సింహ**

హైదరాబాద్, అక్టోబర్ 15 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో ఐవీఎఫ్ కేంద్రాన్ని హెల్త్ మినిస్టర్ దామోదర రాజనర్సింహ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యారోగ్య శాఖపై ఎంతో అధ్యయనం చేశానని అన్నారు. ఇంకా చాలా చేయాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. జూడాలు సమ్మెకు వెళ్తామని చెప్పారు. ఎన్నో ఏళ్లుగా సమస్యలు

మిగతా 2 లో



## రాష్ట్రంలో రానున్న మూడు రోజులు వర్షాలు

**హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి**

తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 15 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో వచ్చే మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి

మిగతా 2 లో

# మహారాష్ట్ర, జార్ఖండ్‌లో మోగిన ఎన్నికల నగారా




మొదటి పేజీ తరువాయి

గడవు అక్టోబర్ 29వ తేదీతో ముగుస్తుంది. నామినేషన్ల పరిశీలన అక్టోబర్ 30న జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు నవంబర్ 4వ తేదీతో ముగుస్తుంది. నవంబర్ 25వ తేదీలోగా ఎన్నికలు ముగియాల్సి ఉంటుంది. జార్ఖాడ్ అసెంబ్లీ ఎన్నికలు రెండు విడతలుగా జరుగనున్నట్టు సీఈసీ ప్రకటించారు. తొలి విడత నవంబర్ 13, రెండో విడత నవంబర్ 20న జరుగుతుంది. తొలి విడత ఎన్నికలకు అక్టోబర్ 18న నోటిఫికేషన్ వెలువడుతుంది. అక్టోబర్ 25తో నామినేషన్ల గడువు ముగుస్తుంది. అక్టోబర్ 28న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. అక్టోబర్ 30తో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుంది. తొలి విడతలో భాగంగా 43 నియోజకవర్గాలకు నవంబర్ 13న పోలింగ్ జరుగుతుంది. రెండో విడత నోటిఫికేషన్ అక్టోబర్ 22న వెలువడుతుంది. అక్టోబర్ 29తో నామినేషన్ల గడువు ముగుస్తుంది. అక్టోబర్ 30న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు నవంబర్ 1వ తేదీతో ముగుస్తుంది. నవంబర్ 20న రెండో విడత పోలింగ్ జరుగుతుంది. నవంబర్ 23న కౌంటింగ్ జరిపి ఫలితాలు ప్రకటిస్తారు. కాగా, 288 మంది సభ్యులున్న మహారాష్ట్ర అసెంబ్లీ గడువు నవంబర్ 26తో ముగుస్తోంది. ఈలోపు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. 81 స్థానాలున్న జార్ఖండ్ అసెంబ్లీ గడువు వచ్చే ఏడాది జనవరి 5వ తేదీతో



ముగుస్తుంది. మహారాష్ట్రలో బిజీపీ, శివసేన, ఎన్‌సీపీతో కూడిన మహాకూటమి ప్రభుత్వం అధికారంలో ఉండగా, జార్ఖాండ్‌లో జెఎంఎం అధికారంలో ఉంది. అలాగే ఉత్తరప్రదేశ్‌లోని 9 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికల తేదీని కూడా ఎన్నికల కమిషన్ మంగళవారంనాడు ప్రకటించింది. నవంబర్ 13న పోలింగ్ జరుగనుండగా, నవంబర్ 23న ఫలితాలు ప్రకటిస్తారు. మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను కూడా ఇదే రోజు ప్రకటిస్తారు. కాగా, ఉత్తరప్రదేశ్‌లో ఉప ఎన్నికలు జరుగనున్న 9 అసెంబ్లీ స్థానాల్లో మీరాపూర్, కుందర్కి, ఘజియాబాద్, ఖైర్, కర్హాల్, సిషామౌ, ఫూల్పూర్, కతెహారి, మజవాన్ ఉన్నాయి. వీటిలో నాలుగు స్థానాలను సమాజ్‌వాదీ పార్టీ గెలుచుకోగా, బీజేపీ 3, రాష్ట్రీయ లోక్‌దళ, నిషద్ పార్టీ చెరో స్థానం గెలుచుకున్నాయి. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో గెలుపొందిన ఆయా పార్టీల నేతలు తాము గెలిచిన అసెంబ్లీ స్థానాలను వదులుకోవడంతో యూపీలోని 9 అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ ఉప ఎన్నికలు అనివార్యమయ్యాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి యూపీలో ఎదురుదెబ్బ తగలడంతో ఈ అసెంబ్లీ ఉప ఎన్నికలు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు గట్టి సవాలనే చెప్పాలి.

## మరో సారి ఢిల్లీ పర్యటనకు సీఎం రేవంత్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

పిలుపొచ్చింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీ పర్యటనకు సిద్ధమయ్యారు. పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ తో కలిసి ఆయన అక్టోబర్ 17న ఆయన ఢిల్లీకి వెళ్లనున్నారు.. సీడబ్ల్యూసీ సమావేశంలో పాల్గొనబోతున్నారు. సీఎం ఢిల్లీ వెళ్లినప్పుడల్లా కేబినెట్ విస్తరణతో పాటు నామినేటెడ్ పదవులపై రాష్ట్ర నేతల్లో ఆశలు రేగుతూనే ఉన్నాయి. ఇప్పుడు మరోసారి రేవంత్ ఢిల్లీ బాట పట్టడంతో మళ్లీ కేబినెట్ విస్తరణపై జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ సారి పర్యటనతో కేబినెట్ విస్తరణపై క్లారిటీ రాబోతోందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సుమారు 11 నెలల కావోస్తోంది. అప్పటి నుంచి క్యాబినెట్ విస్తరణ ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి చెబుతూ వస్తున్నారు. ఈ క్రమంలో శ్రావణమాసం లోపు మంత్రివర్గంలోకి కొత్త మంత్రులు చేరుతారని అందరూ అనుకున్నారు. కానీ అది జరగలేదు.. దసరా కల్లా తెలంగాణ మంత్రివర్గ విస్తరణ జరగవచ్చనే ప్రచారం జోరుగా సాగింది. కానీ అనూహ్యంగా వాయిదా పడింది. ఇప్పటికే హర్యానా, జమ్మూకశ్మీర్ ఎన్నికలు పూర్తవడంతో తెలంగాణ కేబినెట్ విస్తరణపై కాంగ్రెస్ అధిష్ఠానం ఫోకస్ పెట్టినట్టు పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. తెలంగాణ క్యాబినెట్ విస్తరణ గురించి మాట్లాడేందుకే పార్టీ పెద్దలు రేవంత్‌ను ఢిల్లీ పిలిపించుకున్నట్లు తెలుస్తోంది. ఈ పర్యటనతో విస్తరణపై క్లారిటీ వచ్చే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. 16 సాయంత్రం ఆయన డిల్లీకి వెళ్లబోతున్నారు. సీడబ్ల్యూసీ మీటింగ్ అనంతరం తెలంగాణ విషయాలను చర్చించేందుకు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పెద్దలతో రేవంత్ సమావేశం కాబోతున్నారు. ఈ మీటింగ్లోనే విస్తరణపై క్లారిటీ వస్తుందని పార్టీలో టాక్ నడుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి ఈసారైనా కొత్త మంత్రుల లిస్ట్ తో వస్తారో లేదో చూడాలి.

## గురుకుల పాఠశాలల తాళాలు వేస్తే కేసులు నమోదు చేయండి



మొదటి పేజీ తరువాయి

తప్పకుండా చెల్లిస్తుందని చెబుతున్నప్పటికీ, పిల్లలను బయట ఉంచి తాళాలు వేయడం కరెక్ట్ కాదన్నారు. అద్దె బకాయిలకు సంబంధించిన వివరాలు తెప్పించుకొని వాటిని విడుదల చేసేందుకు సమాయత్తమవుతున్న తరుణంలో ఎవరో చెప్పిన మాటలు విని పాఠశాల భవనాలకు తాళాలు వేయడం కరెక్ట్ కాదని మంత్రి అన్నారు. తాను సంక్షేమ శాఖ మంత్రిగా భవన యజమానులకు విజ్ఞప్తి చేస్తున్నానని, వెంటనే తాళాలు తీయాలని, లేని పక్షంలో ప్రభుత్వ పరంగా చర్యలుంటాయని హెచ్చరించారు. పాత బకాయిలు ఇప్పించే బాధ్యత తాము తీసుకుంటామని భరోసా ఇచ్చారు. విద్యా బోధనకు ఆటంకం కలిగిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని అన్నారు. గురుకులాల ప్రిన్సిపాల్స్, ఆర్సీవోలు ఎక్కడైనా యజమానులు ఇబ్బంది పెట్టనట్లయితే సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని అన్నారు. తాళాలు వేసిన వారి భవనాలను ఖాళీ చేసి వేరే చోటకు మార్చేందుకు ప్రత్యామ్నాయాలను పరిశీలించాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు.

## గాంధీ ఆసుపత్రిలో ఐవీఎఫ్ కేంద్రం ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

అపరిష్కృతంగా ఉన్నాయన్నారు. ఇప్పటికే హాస్టల్స్, ఇతర సమస్యలు పరిష్కరించినట్లు తెలిపారు. 15 రోజుల్లో పేట్ల బురుజులో ప్రారంభిస్తామని అన్నారు. ఉస్మానియా ఆస్పత్రిలో కొత్త భవనం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ప్రతినెలా 10వ తేదీలోగా డాక్టర్లకు స్టైఫండ్ ఇస్తున్నామని అన్నారు. గత బీఆర్ఎస్ సర్కార్ వైద్య వ్యవస్థను గందరగోళం చేసిందని మండిపడ్డారు. కేవలం కాగితాలకు మాత్రమే పరిమితమైందన్నారు. జీవోలు తీసుకొచ్చినా



ఎందుకు అమలు కాలేదని ప్రశ్నించారు. గత పాలకుల నిర్ణయాల వల్ల నిర్వీర్యమైన తెలంగాణ ప్రజారోగ్య వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. సామాన్యుడికి మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నామని గుర్తుచేశారు. ఇంత చేస్తున్నా ప్రజా ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తారా మంత్రి దామోదర రాజనర్సింహా అంటూ ధ్వజమెత్తారు.

## సొంత పార్టీ పై ఎంపీ ధర్మపురి అరవింద్ విమర్శలు

మొదటి పేజీ తరువాయి

గెలిచింది. లోకసభ ఎన్నికల్లో బిజెపికి ఓటేసిన ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో ఎందుకు వేయడం లేదు.. బీజేపీ ప్రభుత్వం వస్తుందనుకున్న సమయంలో 8 సీట్లకు ఎందుకు పరిమితం అయ్యాం.. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కు ప్రజలు ఎందుకు ఓటేయడం లేదు.. బాధ్యులు ఎవరు... ఈ అంశాల పై బీజేపీ ఆలోచన చేయాలి రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే.. ఎవరిని చెప్పు కింద తొక్కి పెట్టాలో మాకు తెలుసు అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు ఎంపీ అరవింద్. మరోవైపు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పై కూడా సంచలన వ్యాఖ్యలు చేశారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో పలు ప్రాంతాల్లో రోడ్ల పరిస్థితి గురించి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుదామంటే తాను నా ఫోన్ ఎత్తడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు ఎంపీ ధర్మపురి అరవింద్.

## రాష్ట్రంలో రానున్న మూడు రోజులు వర్షాలు



మొదటి పేజీ తరువాయి

నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. చక్రవాతపు ఆవర్తనం దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరం వద్ద పశ్చిమ %-% మధ్య బంగాళాఖాతంలో సగటు సముద్ర మట్టం నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు కేంద్రీకృతమైందన్న వాతావరణ శాఖ అధికారులు, దీని ప్రభావంతో రాష్ట్రంలో తూర్పు, ఆగ్నేయ దిశల నుంచి గాలులు వీస్తున్నాయని తెలిపారు.

ఈ ప్రభావంతో మంగళవారం ఉమ్మడి నిజామాబాద్, ఖమ్మం, నల్గొండ, వరంగల్, హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్, మహబూబ్ నగర్, నిర్మల్ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈనేపథ్యంలోనే ఈ జిల్లాలకు అధికారులు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. కాగా ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని.. వాయువ్య దిశగా కదులుతూ మరింత బలంగా మారుతుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

మంగళవారం ఉదయం వరకు మధ్యబంగాళాఖాతం వరకు చేరుతుందని.. ఆ తర్వాత రెండురోజుల్లో మరింత ముందుకు కదులుతూ పశ్చిమ వాయువ దశగా కదులుతూ తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ ఏపీ తీరాలకు చేరే అవకాశం ఉందని వెల్లడించింది. మరోవైపు ఏపీలో కూడా వర్షాలు కురుస్తున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో నెల్లూరు, ప్రకాశం, విశాఖ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వచ్చే 4 రోజులు అక్కడ భారీ నుంచి కుండపోత వానలు కురవొచ్చని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇదిలా ఉంటే సోమవారం హైదరాబాద్‌లో పలుచోట్ల వర్షం కురిసింది. ముఖ్యంగా కూకట్‌పల్లి, హైదర్‌నగర్, ఆల్విన్ కాలనీ, ప్రగతినగర్, సంగారెడ్డి జిల్లాలోని పటాన్‌చెరు, వికారాబాద్ జిల్లా తాండూరు, బహదూర్‌పల్లి, సూరారం, గుండ్ల పోచంపల్లి ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో వాహనదారులు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## డీవోపీటీ ఆదేశాలను సవాల్ చేసిన ఐఏఎస్‌లకు నిరాశ

మొదటి పేజీ తరువాయి

సమాచారం. కాగా, తెలంగాణలో పని చేస్తోన్న ఏపీ కేడర్ ఐఏఎస్‌లను తిరిగి ఏపీకి వెళ్లాలని ఏపీలో పని చేస్తోన్న తెలంగాణ కేడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారులు తెలంగాణ వెళ్లాలని డీవోపీటీ ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. దీంతో తెలంగాణలో పని చేస్తోన్న ఏపీ కేడర్ ఐఏఎస్ అధికారులు ఆమ్రపాలి, వాకాటి కరుణ, రొనాల్డ్ రాస్, వాణి ప్రసాద్, ఏపీలో పని చేస్తోన్న తెలంగాణ కేడర్ అధికారిని సృజన డీవోపీటీ ఆదేశాలను క్యాట్‌లో సవాల్ చేశారు. సొంత కేడర్ స్టేట్లకు వెళ్లాలన్న డీవోపీటీ ఆదేశాలను రద్దు చేస్తూ తమను ప్రస్తుతం పని చేస్తోన్న రాష్ట్రాల్లోనే కొనసాగేలా ఉత్తర్వులు ఇవ్వాలని వేర్వేరుగా క్యాట్‌కు విజ్ఞప్తి చేశారు. ఐఏఎస్‌ల పిటిషన్లపై క్యాట్ 2024, అక్టోబర్ 15న విచారణ చేపట్టింది. ఐఏఎస్ అధికారుల కేటాయింపుపై డీవోపీటీకే పూర్తి అధికారులు ఉన్నాయని ఐఏఎస్ అధికారుల తరుపు లాయర్లు వాదనలు వినిపించారు. డీవోపీటీ సైతం క్యాట్ ముందు తమ వాదనలను వినిపించింది. ఇరు వర్గాల వాదనలు విన్న న్యాయస్థానం డీవోపీటీ వాదనలతో ఏకీభవించింది. డీవోపీటీ ఆదేశాల ప్రకారం ఐఏఎస్ అధికారులు సొంత కేడర్ రాష్ట్రాలకు వెళ్లాలని క్యాట్ తీర్పు వెలువరించింది. ఈ క్రమంలో క్యాట్ తీర్పుపై అధికారులు ఐఏఎస్ లు హైకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించుకోవడంతో అక్కడ ఎలాంటి తీర్పు వస్తుందనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

## ఉపాధ్యాయుల పోస్టింగ్ ఉత్తర్వులు వాయిదా

మొదటి పేజీ తరువాయి

కార్యాలయాలకు చేరుకున్నారు. అక్కడికి వచ్చిన అభ్యర్థులకు కౌన్సెలింగ్ వాయిదా పడిందని చావు కబురు చల్లగా చెప్పారు. దీంతో అభ్యర్థులు నిరాశతో వెనుతిరిగారు. సూచించిన కార్యాలయాల్లో జరిగే కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని సోమవారం ఫోన్ల ద్వారా సమాచారం ఇచ్చారు. చెప్పినట్టుగా మంగళవారం ఉదయం 9 గంటలకు కార్యాలయాలకు వచ్చారు. అక్కడ వారికి చుక్కెదురైంది. కౌన్సిలింగ్ వాయిదా పడిందని ప్రకటించారు. తిరిగి కౌన్సెలింగ్ నిర్వహించే తేదీని త్వరలో ప్రకటిస్తామని పేర్కొన్నారు. కౌన్సెలింగ్ కోసం ఉదయం 6 గంటలకు టెంట్లు వేశారు. వాటిని 9 గంటలకు తీసివేశారు. ఇటీవల అభ్యర్థులు సీఎం రేవంత్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు. ఈ రోజు పోస్టింగ్ ఇవ్వాల్సి ఉంది. పోస్టింగ్ కౌన్సెలింగ్ సాంకేతిక కారణాలతో వాయిదా పడినట్టు తెలుస్తోంది.

## గ్రూప్-1 పరీక్షలకు తొలిగిన అడ్డంకి

మొదటి పేజీ తరువాయి

ఫైనల్ కీలోనూ సరైన సమాధానాలు ఇవ్వలేదని, ఆ ప్రశ్నలకు మార్కులు కలిపి జాబితా మరోసారి విడుదల చేయాలని పిటిషనర్లు కోర్టును ఆశ్రయించారు. పిటిషనర్లు లేవనెత్తిన అభ్యంతరాల్లోని ప్రశ్నలపై ఆయా సబ్జెక్టుల నిపుణుల దృష్టికి తీసుకెళ్లి ఆ తర్వాతే ఫైనల్ కీ విడుదల చేశామని టీజీపీఎస్సీ కోర్టుకు తెలిపింది. పరీక్షల నిర్వహణపై సర్వీస్ కమిషన్‌కు తుది అధికారం ఉంటుందని గ్రూప్ మెయిన్స్‌కు ఇప్పటికే 30 వేలకు పైగా అభ్యర్థులు సిద్ధమయ్యారని కోర్టుకు వివరించింది. ఈ దశలో హైకోర్టు జోక్యం చేసుకుంటే సన్నద్ధమౌతున్న అభ్యర్థులంతా నష్టపోతారని టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది వాదించారు. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది. ఇవాళ ఆ పిటిషన్లు కొట్టివేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో ఈ నెల 21 నుంచి 27 వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు యథావిధిగా జరగనున్నాయి.

## కాంగ్రెస్ వచ్చాకే రాష్ట్రంలో కొలువుల జాతర మొదలు

మొదటి పేజీ తరువాయి

మాట్లాడారు. డ్యూటీని నిబద్ధత, అంకితభావంతో పనిచేసి, ప్రజలకు సేవ చేయాలన్నారు. 'బీఆర్ఎస్ పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు నిరుద్యోగులను పట్టించుకోలేదు. ఉద్యోగాలు ఇవ్వక నిరుద్యోగులను ఇబ్బందులు పెట్టింది. ఏళ్లకొద్ది నిరుద్యోగుల కష్టాలను కాంగ్రెస్ వచ్చిన తర్వాత దూరం చేసింది. సీఎం రేవంత్ రెడ్డి ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చి, పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాడు. మేనిఫెస్టోలో ఇచ్చిన్నట్లు జాబ్‌క్యాలెండర్‌ప్రకటించారు. అధికారులుగా ప్రజాప్రభుత్వంలో భాగస్వామ్యం కావాలి. కష్టపడి పనిచేయాలి. మీ కుటుంబానికి, ప్రభుత్వానికి మంచి పేరును తీసుకురావాలి. పనితనంతోనే గుర్తింపు వస్తుంది. శాశ్వతంగా నిలిచిపోయేలా మీ పనులు ఉండాలి. నాణ్యతపై ఎక్కడ రాజీ పడొద్దు అని మంత్రి సీతక్క అన్నారు.

## అంబేద్కర్ ఓపెన్ వర్శిటీలో ప్రవేశాలకు గడువు పెంపు

మొదటి పేజీ తరువాయి

ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వర్శిటీలో 2022-23, 2023-24 విద్యా సంవత్సరాల్లో డిగ్రీలో చేరి ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు, అంతకు ముందు చేరి సకాలంలో ఫీజు చెల్లించలేక పోయిన వారు అక్టోబర్ 30వ తేదీ లోపు ట్యూషన్ ఫీజును చెల్లించాలని ఇంఛార్జ్ రిజిస్ట్రార్ పేర్కొన్నారు. ఆన్ లైన్‌లో నమోదు, తదితర అంశాలపై సందేహాలుంటే సమీపంలోని అధ్యయన కేంద్రాన్ని సందర్శించాలని లేదా విశ్వవిద్యాలయ టోల్‌ఫ్రీ నంబర్ 18005990101, హెల్ప్‌డెస్క్ నంబర్లు 7382929570/580, 040-23680222/333/555లను సంప్రదించాలని సూచించారు. పూర్తి వివరాల కోసం www.braouonline.in లేదా www.braou.ac.in విజిట్ చేయాలని వివరించారు.

## నేడు హైడ్రా పై బీఆర్ఎస్ కీలక సమావేశం

మొదటి పేజీ తరువాయి

జరగనున్నది. హైడ్రా కూల్చివేతలు, మూసీ నిర్వాసితుల విషయంలో ఇటీవల కేటీఆర్, హరీశ్ రావు తదితరులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈసందర్భంగా హైడ్రా బాధితుల తరపున బీఆర్ఎస్ కొట్లాడుతుందని ప్రకటించారు. అయితే హైడ్రా విషయంలో గ్రేటర్ బీఆర్ఎస్ పరిధిలోని మరికొంత మంది కీలక నేతలు సైలంట్ గా ఉన్నారనే చర్చ హాట్ టాపిక్ గా మారింది. దీంతో ఈ అంశంలో గ్రేటర్ పరిధిలోని నేతల మధ్య ఏకాభిప్రాయం లేదనే టాక్ రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నది. ఇదే సమయంలో గ్రేటర్ పరిధికి చెందిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి తాను టీడీపీలో చేరబోతున్నానని ప్రకటించారు. ఈ ఇటువంటి తరుణంలో హైడ్రా పేరుతో జీహెచ్ఎంసీ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేటీఆర్ సమావేశం కాబోతుండటం పొలిటికల్ కారిడార్ లో ఆసక్తిగా మారింది.

## ఇండియన్ నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటుపై అపోహలద్దు

మొదటి పేజీ తరువాయి

అపోహపడుతున్నారు. పర్యావరణ సంరక్షణలో కేంద్రం దృఢనిశ్చయంతో ఉంది. స్థానికులపై ప్రభావం పడుతుందంటే పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు. స్థానికులపై వెరీ లో ఫ్రీక్వెన్సీ (వీఎల్ఎఫ్)నుంచి ఎలాంటి చెడు ప్రభావం ఉండదు. స్థానికుల ఆర్థిక ప్రగతికి వీఎల్ఎఫ్ దోహదపడుతుంది. స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయిని రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించారు.



తీన్మార్
తెలుగు దినపత్రిక

## జమ్మూకు రాష్ట్ర హోదా సాధ్యమేనా...

పది సంవత్సరాల సుదీర్ఘ ఎదురు చూపుల తర్వాత జమ్మూ కశ్మీర్‌లో ఎన్నికలు ఎట్టకేలకు ముగిశాయి. ప్రజలంతా పెద్ద ఎత్తున ఓటింగ్‌లో పాల్గొని, తమ నిర్ణయాన్ని వెల్లడించారు. గతంతో పోలిస్తే పెద్దగా మార్పుల్లేని ఫలితాల్లో జమ్మూ కాశ్మీర్‌లో కాంగ్రెస్ పొత్తుతో నేషనల్ కాన్ఫిరెన్స్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. ఇక, బీజేపీ కాస్త ఎక్కువ ఆశించినప్పటికీ అనుకున్నట్లే జమ్మూలో ఉనికి చాటుకుంది. అయితే, ఎన్నికలకు ముందు ఈ రెండు పార్టీలూ ఇచ్చిన హామీ ఒక్కటే? ఎన్నికల తర్వాత జమ్మూ కశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హోదా ఇస్తామూ అని! మరి, ఈ హామీ నెరవేరుతుందా? జమ్ముకాశ్మీర్‌కు ఇప్పట్లో రాష్ట్ర హోదా సాధ్యమా?బీజేపీ రాజకీయాల్లో జమ్మూ కాశ్మీర్‌కు ఒక ప్రత్యేక స్థానం ఎప్పుడూ ఉంటుంది. పదేళ్ల భారతదేశాన్ని పాలించి, మూడో సారి కూడా కేంద్రంలో పవర్ సాధించిన బీజేపీ ప్రభుత్వం ఇప్పటికీ కాశ్మీర్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తుంది. ఇలా ఎందుకు అనే ప్రశ్నకు అనేక వాదనలు ఉన్నాయి. అయితే, బీజేపీ చెప్పేది మాత్రం ఆ ప్రాంతంపై పాకిస్థాన్ హస్తం పడకుండా చేయడం కోసమేననీ, అక్కడి తీవ్రవాదాన్ని అంతం చేయడానికే అని చెబుతోంది. అందుకే ఆర్టికల్ 370 రద్దు చేసినట్లు వెల్లడించింది.కాశ్మీర్ రీఆర్గనైజేషన్ చట్టాలు అన్నీ అందులో భాగంగానే చెబుతారు. మొత్తానికి ఎన్నికల ముందే కేంద్ర ప్రభుత్వం అన్ని సర్దుబాట్లూ చేసింది. జమ్మూ కాశ్మీర్‌లో అసెంబ్లీ సీట్ల కేటాయింపులు, లెఫ్టినెంట్ గవర్నర్లకు పెంచిన అధికారాలతో బీజేపీ వ్యూహం పకడ్బంధీగా ఉంది. సుప్రీం కోర్టు ప్రమేయంతో జరిగిన ఎన్నికల్లో గెలుపు తమదంటే, తమదంటూ సవాళ్లు విసురుకున్న పార్టీలకు ఓటర్లు తమ తీర్పును చెప్పారు. ఇప్పుడున్న ప్రశ్నల్లా? జమ్మూ కశ్మీర్‌కు మళ్లీ రాష్ట్ర హోదా దక్కుతుందా..? లేదంటే, కేంద్ర పాలిత ప్రాంతంగానే కొనసాగుతుందా? అని.ఎప్పటిలాగే ఫలితాల్లో పెద్దగా మార్పు కనిపించలేదు. జమ్మూలో బీజేపీ తన ఉనికిని చూపించగా? కాశ్మీర్ వ్యాలీలో నేషనల్ కాన్ఫిరెన్స్ ప్రభావం కొనసాగింది. గతంలో బీజేపీతో పొత్తు పెట్టుకున్న మరో ప్రాంతీయ పార్టీ పీడీపీకి చుక్కెదురయ్యింది. ఎగ్జిట్ పోల్స్‌లో చెప్పినట్లు హంగ్ ప్రభుత్వం ఏర్పాటుకు అవకాశమే లేదు. కాంగ్రెస్‌తో కలిసిన నేషనల్ కాన్ఫిరెన్స్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. ఒమర్ అబ్దుల్లా ముఖ్యమంత్రిగా అయ్యే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి.అయితే, ఎన్నికలకు ముందు అటు ఒమర్? ఇటు, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇద్దరి హామీల్లో కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇవ్వడం ప్రధానాంశంగా ఉంది. బీజేపీ అయితే ఎన్నికల ప్రచారంలో ఇంకాస్త ముందుకెళ్లి, బీజేపీ గెలిస్తే పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను కూడా భారత్ తిరిగి సొంతం చేసుకుంటుందని ప్రకటించారు. ఇప్పుడు, ఆ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదు. ఈ సంగతి పక్కన పెడితే? బీజేపీ చెప్పినట్లు జమ్ము కాశ్మీర్‌కు మళ్లీ రాష్ట్ర హోదా ఇస్తారా లేదా అన్నదే ఇక్కడ ప్రశ్న.ఒమర్ అబ్దుల్లా కూడా, ఎన్నికల గెలుపు తర్వాత మాట్లాడుతూ? రాష్ట్ర హోదా ఇవ్వాలనే తీర్మానాన్ని ప్రధాని నరేంద్ర మోడీకి సమర్పిస్తామని అన్నారు. ఇందులో భాగంగానే నియోజవర్గాల పునర్విభజన, ఎన్నికలు, రాష్ట్ర హోదా వరుసుగా జరుగుతాయని అన్నారు. అయితే, ఎన్నికల మూడ్‌లో ఉన్నప్పుడు కొందరు నేతలు జమ్మూ కశ్మీర్‌ను భారత రాజధాని ఢిల్లీతో పోల్చుతూ వ్యాఖ్యలు చేశారు. దీనిపై, ఒమర్ అబ్దుల్లా ఘాటుగా స్పందించారు.కాశ్మీర్‌ను ఢిల్లీతో పోల్చవద్దనీ? బీజేపీ పెద్దలే ఎన్నికల తర్వాత కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇస్తామని చెప్పినట్లు గుర్తు చేశారు. ఇక, 2019 వరకూ కాశ్మీర్ రాష్ట్రంగానే ఉందనీ? ఈ ప్రాంత ప్రజలకు తిరిగి రాష్ట్రాన్ని ఇవ్వడం కేంద్రం బాధ్యత అని అన్నారు. 2019లో జమ్మూ కశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో అక్కడ రాష్ట్ర హోదా రద్దయ్యింది. జమ్మూ కశ్మీర్‌ను రెండుగా చీల్చి, లద్ధాక్, జమ్మూ కశ్మీర్‌లను రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా మార్చారు. అప్పటి నుండీ కాశ్మీర్ ఎన్నికలపై కాలయాపన జరుగుతూనే ఉంది.ఇప్పుడు, ఎన్నికలు జరిగాయి. అయితే, ఈ ఎన్నికల ప్రచారంలో పలుసార్లు కేంద్ర మంత్రి అమిత్ షా..ఎన్నికల తర్వాత జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇస్తామని అన్నారు. హోం మంత్రి అమిత్ షా చెప్పినట్లు జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇస్తామని చెప్పినప్పటికీ? ఎప్పుడు ఇస్తామన్నది మాత్రం స్పష్టంగా చెప్పలేదు. సమయం వచ్చినప్పుడు యూటీ నుండి రాష్ట్రంగా చేస్తామని అన్నారు. నిజానికి, 2019లో కశ్మీర్ రాష్ట్ర హోదాని రద్దు చేసి, కేంద్ర పాలిత ప్రాంతంగా చేసినప్పుడు ఒమర్ అబ్దుల్లా ఒక శపథం చేశారు. కాశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతంగా ఉన్నంత వరకూ జమ్మూ కశ్మీర్ అసెంబ్లీలో అడుగుపెట్టనని అన్నారు.తాజా ఎన్నికల్లో రెండు నియోజకవర్గాల నుండి పోటీ చేసి, రెంటిలోనూ విజయం సాధించారు. ఇక, ఇప్పుడు ప్రభుత్వాన్ని కూడా ఆయనే ఏర్పాటు చేయనున్నారు. మరి, రాష్ట్ర హోదా వచ్చినప్పుడే అసెంబ్లీలో అడుగుపెడతానన్న అబ్దుల్లా కేంద్రం కశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇచ్చేవరకూ పరిపాలన కొనసాగించరా అంటే కాకపోవచ్చు. ఆయన మాటలను ప్రజలు మరో విధంగా అర్థం చేసుకోవాలి. గెలిస్తే త్వరగా తీసుకొస్తామనే ఆలోచనలో అబ్దుల్లా ఆ శపథం చేసుండాలి. ఏది ఏమైనా, అమిత్‌షా మాట మీద నిలబడతారా లేదా అన్నదే ఇప్పుడు తేలాల్సి ఉంది.ఒకవేళ జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇస్తే గతంలో ఉన్నట్లే అది లద్ధాక్‌తో కలిసి ఉంటుందా..? కాదు, ఉండదు. ఇది స్పష్టంగానే ఉంది. లద్ధాక్ ఇకపైన కూడా కేంద్ర పాలితంగా ఉంటుందన్నది స్పష్టం.ఎందుకంటే, ఆర్టికల్ 370తో ప్రత్యేక ప్రతిపత్తి గల జమ్మూ కశ్మీర్‌లో ఉన్న లద్ధాక్ మళ్లీ అందులో కలవడా నికి ఆర్టికల్ 370 లాంటి పరిస్థితులు రానే రావు.ఇది కూడా అమిత్ షా గతంలోనే స్పష్టం చేశారు.అమిత్ షా వ్యాఖ్యలను బట్టి, జమ్మూ కశ్మీర్‌లో ఆర్టికల్ 370 అంశమనేది చరిత్రలో కలిసి పోయింది. ఎందుకంటే, దాని వల్లనే కశ్మీర్‌లో తీవ్రవాదం వేళ్లూను కుంది. అందుకే, దాన్ని రద్దు చేసి, కాశ్మీర్‌ని శాంతికి, అభివృద్ధికి దగ్గర చేశాము అన్నది అమిత్ షా వ్యాఖ్యలకు అర్థం. అయితే, కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇచ్చి, తాజాగా గెలిచిన ఒమర్ అబ్దుల్లా చేతికి పగ్గాలు ఇస్తే? మళ్లీ పాత పరిస్థితులే వస్తాయనే వాదన భవిష్యత్తులో బీజేపీ నేతలు తీసుకువస్తారా లేదా అన్నది చూడాలి. ఎందుకంటే, రాష్ట్ర హోదా ఇచ్చేది మోడీ మాత్రమే అని చెప్పిన అమిత్ షా? దీన్ని ఒమర్ అబ్దుల్లా ఖాతాలోకి చేరనిస్తారా అనేది సందేహం. అది అవ్వదమ్మా అంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తుందో చూడాలి.

# రామప్ప ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలి

### ప్రపంచ వారసత్వ సంరక్షణ కోసం సేవ చేయాలి
### రామప్ప నందు వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్స్ కార్యక్రమం ప్రారంభం
### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు జిల్లా, అక్టోబర్ 15 (తీన్మార్ న్యూస్): రామప్ప ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలనీ, ప్రపంచ వారసత్వ సంరక్షణ కోసం స్వచ్ఛందంగా సేవ చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం వెంకటపూర్ మండలం పాలంపేట లోని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్ప లో మూడవ వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్ 2024 ట్రైనింగ్ ప్రోగ్రామ్, యువ టూరిజం క్లబ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ 2024 ను జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్స్ 2024 – వర్కింగ్ ఆన్ ది ఫ్యూచర్' అనే థీమ్‌తో వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్స్ 2024 ను ఈరోజు 15 అక్టోబర్ 2024 నుండి 26 అక్టోబర్ 2024 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రపంచ వారసత్వ సంరక్షణ కోసం స్వచ్ఛందంగా సేవ చేయడం ఒక ప్రత్యేకమైన అనుభవమని అన్నారు. WHV లో మాతో చేరండి" అనే నినాదంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమం కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ నిర్వహిస్తున్నదనీ, 40 మంది వాలంటీర్స్ దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి యువ టూరిజం క్లబ్స్ తెలంగాణ స్టేట్ లోని వివిధ కాలేజీల నుండి 40 మంది స్టూడెంట్స్ మొత్తంగా 80 మంది వాలంటీర్స్ పాల్గొనడం జరుతుందని తెలిపారు. చరిత్ర సాంస్కృతి సాంప్రదాయాలు పర్యాటకం కాకతీయుల చరిత్ర కాకతీయుల కన్స్ట్రక్షన్ టెక్నాలజీ ఇతర అంశాలపై లెక్చర్స్, ఫీల్డ్ ట్రిప్స్ ఉంటాయని, తెలంగాణ పర్యాటక శాఖ తెలంగాణ ప్రభుత్వం సహకారంతో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ట్రైనింగ్ అనేది ప్రతి ఒక్కరికి చాలా ముఖ్యమైనదని, ట్రైనింగ్ లో దేశంలోని వివిధ యూనివర్సిటీల ప్రొఫెసర్ ద్వారా వివిధ సబ్జెక్టుల మీద క్లాసు నిర్వహించడం జరుగుతూ ఫీల్డ్ ట్రిప్ లో కూడా చరిత్ర సాంస్కృతి సంప్రదాయాలు టెక్నాలజీ గురించి ఫీల్డ్ ట్రిప్ లో ఎక్స్ప్లెయిన్ చేయడం జరుగుతుందని, ఇది ఒక మంచి ఎన్టైట్మెంట్ గా వాలంటీర్స్ కి ఉపయోగపడుతుందని, స్టూడెంట్స్ ఏ సబ్జెక్టులు చదివినా కూడా చరిత్ర అనేది కంపల్సరీ ఏ సబ్జెక్టు వారికైనా అవసరం ఉంటుందనీ తెలుసుకోవడం చాలా ముఖ్యమైన దిగా భావించాలని చెప్పారు. ప్రొఫెసర్ పాండురంగారావు మాట్లాడుతూ కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ రామప్పని దినేష్కో తీసుకురావ డానికి ఏ విధమైన ప్రయత్నాలు జరిగినదని విషాధికరించారు. కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ట్రస్ట్ మెంబర్ శ్రీధర్ రావు మాట్లాడుతూ కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ పుట్టుక దాని విధివిధానాలు పని విధానం ఏ విధమైన పనులు చేశార అనే దానిమీద విషీకరించారు. జిల్లా టూరిజం అధికారి శివాజీ మాట్లాడుతూ యువ టూరిజం క్లబ్స్ ద్వారా స్టూడెంట్స్ కి పర్యాటక రంగం మీద ఎక్కువ ఆసక్తి కలుగుతూ వివిధ ప్రదర్శనలు ఇవ్వడం వలన విజ్ఞానం పొందవచ్చని అన్నారు. ములుగు డిగ్రీ కాలేజ్ హిస్టరీ లెక్చరర్ లత మాట్లాడుతూ హిస్టరీ స్టూడెంట్స్ కి ఇలాంటి కోర్సెస్ చాలా ఉపయోగపడతాయని అన్నారు. చివరగా అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ మాట్లాడుతూ యువ టూరిజం క్లబ్స్ అనే కాన్సెప్ట్ మినిస్ట్రీ ఆఫ్ టూరిజం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ద్వారా పరిచయం చేసి దేకో అపన దేశ్ అనే కార్యక్రమంలో భాగంగా మన చుట్టుపక్కల ప్రదేశాలను చూసి తర్వాత వేరే ప్రదేశాలకు చూడడానికి టూరిజం క్లబ్స్ అనే కాన్సెప్ట్ ద్వారా ప్రతి స్కూల్ కాలేజీ లో టూరిజం క్లబ్ క్రియేట్ చేసి పిల్లలకు పర్యాటకం చరిత్ర సంస్కృతి మీద అవగాహన కలిగే విధంగా ఈ క్లబ్స్ నిర్వహిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించిన నిర్వహించడానికి ఉపయోగపడిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటాపూర్ రాజు, యోగ టీచర్ యోగి రాంబాబు, రామప్ప దేవాలయ టూరిస్ట్ గైడ్స్ విజయ్ వెంకటేష్ కేంద్రపురావస్తు శాఖ సిబ్బంది, దేవాదాయ శాఖ సిబ్బంది, పర్యాటక అభివృద్ధి సంస్థ సిబ్బంది శ్రావణ్, రంజిత్, దేశంలోని నలుమూల నుండి వచ్చిన వాలంటీర్స్ హైదరాబాద్ సిటీ కాలేజ్ స్టూడెంట్స్ వరంగల్ పింగిలి మహిళా కాలేజీ స్టూడెంట్స్ కాకతీయ యూనివర్సిటీలో ఇస్ట్రీ స్టూడెంట్స్, టూరిజం స్టూడెంట్స్ కాకతీయ యూనివర్సిటీలోని జియాలజి స్టూడెంట్స్ ములుగు డిగ్రీ కాలేజ్ స్టూడెంట్స్ తమిళనాడు నుండి ఆర్కిటెక్చర్ ఇంజనీరింగ్ స్టూడెంట్స్ హైదరాబాద్ జెఎన్టియు ఆర్కిటెక్చర్ ఇంజనీరింగ్ స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.



# డీసీఎల్ కాంట్రాక్టు కార్మికులకు పని దినాలను పెంచాలి

### – సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్



పాలకవీడు, అక్టోబర్ 15 (తీన్మార్ న్యూస్): మంగళవారం నాడు పాలకవీడు మండలంలోని మహంకాళి గూడెంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ మహాసభ నన్నె పంగ నరేందర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరయ్యి వారు మాట్లాడుతూ మహంకాళి గూడెం గ్రామం నుండి పనిచేస్తున్న డీసీఎల్ కాంట్రాక్టు కార్మికులకు పని దినాలను పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. గత 50 సంవత్సరాలుగా ఈ ప్రాంత ఖనిజ సంపదతో సిమెంటు ఉత్పత్తిని చేస్తూ ఈ ప్రాంత గ్రామమైన చుట్టుపక్కల గ్రామాలకు కాంట్రాక్టు కార్మికులకు పని దినాలు తగ్గించటం చాలా దారుణమని ఆయన అన్నారు ఈ ప్రాంత వాసులు డీసీఎల్ అభివృద్ధి కోసం అనేక త్యాగాలు చేశారని వ్యాపారం తగ్గిందని ఎగుమతి లేదని కాంట్రాక్ట్ కార్మికులకు పని దినాలు తగ్గించటం దారుణం అని ఆయన పేర్కొన్నారు ప్రభుత్వ విధానాల వల్ల నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి సామాన్య ప్రజలు బ్రతుకు భారమై జీవిస్తున్న వేళ కార్మికుల జీవన విధానం చాలా ఇబ్బందిగా ఉందని వారికి పని దినాలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. యాజమాన్యం మావిజ్ఞప్తిని పట్టించుకోకపోతే కార్మికుల పక్షాన సిపిఎం పార్టీ పోరాటాలు నిర్వహించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. అనంతరం మహంకాళి గూడెం సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శిగా నన్నెపంగా రమేష్‌ను ఎన్నుకోవడం జరిగింది ఈ మహాసభ లో మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ తోపాటు మాజీ జెడ్పిటిసి ముషం నరసింహ మరియు గ్రామ నాయకులు మన్నెపంగా రమేష్ ఇంద్రవెల్లి మనోజ్ నన్నె పొంగు నరేందర్ ఉప్పతల గౌతం నందిపాటి నవదీప్ ఉబ్బపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# టియుసిఐ లో ఐఎఫ్టియు విలీన మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



నేరేడుచర్ల, అక్టోబర్ 15 (తీన్మార్ న్యూస్): నేరేడుచర్లలో ఉత్తమ్ పద్మావతి నగర్ ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో 14 రాష్ట్రాలలో అసంఘటిత, సంఘటిత రంగాల్లో పనిచేస్తున్న టి యుసిఐలో ఐఎఫ్టియు 20.10. 2024. 10 గంటల సమయం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే విలీన సభ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఉబ్బపల్లి సైదులు, షేక్ రజాక్, మాతంగి విజయ్, దేవయ్య, తాళ్లూరి రంగయ్య, ఆనంద్, వెంకన్న, తాళ్లూరి లక్ష్మయ్య, షేక్ సయ్యద్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# నిత్యవసర ధరలు తగ్గించాలి

### జమిలి ఎన్నికలు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం
### సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బర్



దేవరకద్ర, అక్టోబర్ 15 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా మదనాపురం మండలం కేంద్రంలో మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ, పేద ప్రజల,మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తుందని ఆరోపించారు. పెరిగిన నిత్యవసర ధరలు వెంటనే తగ్గించాలని, పెట్రోల్ డీజిల్ ధరలను జిఎస్టి పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువులపై అధికంగా టాక్సీలు పెంచడంతో నిత్యవసర వస్తువుల ధరలు అమాంతంగా పెరిగాయన్నారు. నరేంద్ర మోడీ దేశం కోసం, ధర్మం కోసం అంటూ దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అమ్ముకుంటున్నారని, నేషనల్ మోనిటేషన్ పైప్ లైన్ పేరుతో ఆరు లక్షల కోట్ల విలువైన ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేశారని కోరారు. 2024 ఏప్రిల్ నుండిఅంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధర బ్యారెల్ కి 89.40 డాలర్ల నుండి 73.59 డాలర్లకు పడిపోయిందని, దాదాపు 18 శాతం మేర తగ్గిందన్నారు. అయినా మోడీ ప్రభుత్వ ఆదేశాల మేరకు చమురు ఉత్పత్తి కంపెనీలు దేశంలో రిటైల్లో పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించలేదన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలు అధిక ద్రవ్యోల్బణానికి దోహదపడతాయన్నారు. కూరగాయలు, ఆహార ధాన్యాలు, ఇతర నిత్యవసర వస్తువుల ధరలు పెరగడానికి కారణం అవుతాయన్నారు. పెట్రోల్,డీజిల్ రిటైల్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. కేంద్ర క్యాబినెట్ ఇటీవల ఆమోదించిన ఒకే దేశం ఒకే ఎన్నిక భావనను సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది అన్నారు. పార్లమెంటు, శాసనసభ, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడానికి తీసుకునే చర్యలు పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థకు, సమైక్య వ్యవస్థకు విఘాతం కలిగిస్తాయన్నారు. రాష్ట్రాల శాసనసభకు ఐదేళ్ల కాలపరిమితి కల్పిస్తున్న రాజ్యాంగాన్ని ఇది ఉల్లంఘిస్తుంది అన్నారు. రాష్ట్రాల హక్కులను నులిపేసే జమిలీ ఎన్నికలను తిరస్కరించాలని కోరారు. పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వ వైఖరిని నవంబర్ 15 వరకు సభలు, సమావేశాలు, సదస్సుల ద్వారా ప్రజానీకానికి వివరిస్తూ, ఎండగడతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎంమండల కార్యదర్శి వెంకట్రాములు, విష్ణు, మనివర్ధన్, ప్రసాద్, చెన్నయ్య, మొగిలి, సత్యనారాయణ, లక్ష్మన్న, మన్యం, లక్ష్మీ, హారిక, చిన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుడు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన టెన్త్ బ్యాచ్




వనపర్తి నియోజకవర్గం, అక్టోబర్ 15 (తీన్మార్ న్యూస్ ): వనపర్తి జిల్లా పెద్దమందడి మండల గ్రామంలో కొద్దిరోజుల క్రితం ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్న, కొత్త చెన్నకేశవులు గుండెపోటుతో ఆకస్మిక మృతి చెందాడు. విషయం తెలుసుకున్న అతడి మిత్ర బృందం ఏర్పుల.రాములు, వెంకటేష్, రవి, లింగరాజు, సాయి, శ్రీను, బాలరాజు, విష్ణు, కృష్ణాయ, కురుమూర్తిలు నేడు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.

# ఇంపాక్ట్ ఫౌండేషన్ సర్టిఫైడ్ ట్రైనర్ కోర్సుకు పెబ్బేరు యువకుడు



పెబ్బేరు, అక్టోబర్ 15 (తీన్మార్ న్యూస్): హైదరాబాదులోని ఇంపాక్ట్ ఫౌండేషన్ సర్టిఫైడ్ ట్రైనర్ కోర్సులో శిక్షణ పొందేందుకు వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం శా గాపురం గ్రామానికి చెందిన యువకుడు గంగబోయిన బుచ్చయ్య ఎంపిక అయ్యాడు. ఈ శిక్షణ సికింద్రాబాద్ లోని మినర్వా హొటల్ లో ఇంపాక్ట్ ఫౌండర్ సైకాలజిస్ట్ గంపా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రెండు రోజులు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణలో ఉన్న స్థానం నుండి ఉన్నత్తోన్న స్థానం సాధించడం కోసం శిక్షణ ఉపయోగపడుతుందన్నారు.ఈ శిక్షణలో పాల్గొని సర్టిఫికెట్ పొందిన వ్యక్తి తమ గ్రామం,మండలం, పట్టణం, జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోనూ, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే అన్ని పాఠశాలల్లోనూ, కళాశాలల్లోనూ, గురుకుల పాఠశాలల్లోనూ, విద్యార్థులకు ఉచిత వ్యక్తిత్వ వికాస శిక్షణ ఇవ్వడానికి అర్హులని పేర్కొన్నారు. ఈ శిక్షణలో పాల్గొన్న గంగబోయిన బుచ్చయ్య ఈ ట్రైనింగ్ తమకు ఎంతగానో ఉపయోగపడిందని,తనకు అందుబాటులో ఉన్న అన్ని పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం పొందడంపై శిక్షణ ఇస్తాననీ తెలిపారు. ఈ కార్యక్రమంలో, నేషనల్ సెక్రటరీ సుధీర్ బంధంరావూరి,ఇంపాక్ట్ ట్రైనర్, ద ట్రైనర్ సీనియర్ మెంటర్స్ పాల్గొన్నారు.

# సీఎం కప్ ర్యాలీలో క్రీడాకారులు పాల్గొనాలి

జనగామ జిల్లా, అక్టోబర్ 15 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్న సీఎం కప్ – 2024 లో గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు క్రీడా కారులు పాల్గొనుట కోసం రాష్ట్ర ప్రభుత్వం క్రీడాజ్యోతి ర్యాలీని నిర్వహిస్తున్నందున అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా యువజన, క్రీడల అధికారి బి.వెంకటరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల16 వ తేదీన హన్మకొండ జిల్లా నుండి జనగామ జిల్లాలోకి క్రీడాజ్యోతి ర్యాలీ ప్రవేశిస్తుందని, అదే రోజు సాయంత్రం 4.00 గం.లకు యశ్వంతాపూర్ బ్రిడ్జి వద్ద ఉన్న ఎల్లమ్మగుడి నుండి జనగామ చౌరస్తా వరకు ఈ క్రీడాజ్యోతి ర్యాలీ నిర్వహించ బడుతున్నందున జిల్లాలోని క్రీడాకారులు, యువత, క్రీడా సంఘాల సభ్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఇతర ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని జయప్రదం చేయాలని జిల్లా యువజన, క్రీడల అధికారి కోరారు.

# వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్

### – హుజూర్నగర్ నియోజకవర్గ నాయకుడు రాపోల్ నవీన్

నేరేడుచర్ల, అక్టోబర్ 15 (తీన్మార్ న్యూస్): స్థానిక నేరేడుచర్ల మండలం కేంద్రంలోని వైకుంఠపురం రెవిన్యూ పరిధిలో అకాల వర్షాలకు పంట నష్టపోయిన అంకిరెడ్డి పున్నమ్మ పొలాన్ని సందర్శించిన పిదప హుజుర్నగర్ నియోజకవర్గ బిఅర్ యస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ వర్షాలతో నష్టపోయిన వారికి పంట నష్టం కింద రైతులకు ఎకరాకు రూ. 10 వేలు పంట నష్టపరిహారం ఇవ్వాలి అని మండలంలో అకాల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం జరిగింది అని వడగండ్లవాన, అకాల వర్షాలతో పంటలు పోయి రైతులు బాధలో ఉంటే ఒక్క మంత్రి వారికి భరోసా ఇవ్వడం లేదు అని గత ఏడాది అకాల వర్షాల నేపథ్యంలో పంటలు దెబ్బతింటే సూర్యాపేట, వికారాబాద్, వరంగల్ జిల్లాలో పంటలు దెబ్బతింటే స్వయంగా కేసీఆర్ గారు పర్యటించి ధైర్యం కల్పించారు అని అకాల వర్షాలు, వడగండ్ల వానలతో పంట నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరాకు రూ. 10 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం, ఈ కార్యక్రమంలో పంట నష్టపోయిన



రైతు మహిళ రైతు అంకిరెడ్డి పున్నమ్మ, బిఅర్ యస్ నాయకులు పిన్నపరెడ్డి మల్లారెడ్డి, జీలకర రామస్వామి రైతులు నూకల సత్యనారాయణ రెడ్డి అంకిరెడ్డి సోమయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకము గడువు పొడిగింపు

మహబూబాబాద్ జిల్లా, అక్టోబర్ 15 (తీన్మార్ న్యూస్): అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకమునకు యస్సీ విద్యార్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ గడువు అక్టోబర్ 29 వరకు పొడగించారు. 2024-25 వ, విద్యా సంవత్సరమునకు గాను తెలంగాణ ప్రభుత్వం విదేశీ విద్యాలయములల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు షెడ్యుల్డ్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా నిర్వహించ బడుచున్న అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకము ద్వారా షెడ్యుల్డ్ కులములకు చెందిన విద్యార్థులకు 20 లక్షల రూపాయల స్కాలర్ షిప్ అందించుటకు నిర్ణయించడమైనదని, యు. యస్.ఎ, యు కె, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మని, జపాన్, సౌత్ కొరియా న్యూజిలాండ్ విశ్వ విద్యాలయములల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ మొదలగు ప్రొఫెషనల్ కోర్సులల్లో చదువలనుకుంటున్న యస్సీ విద్యార్థుల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యుల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఇంచార్జి అధికారిణి పి. నర్మద నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రొఫెషనల్ కోర్సులల్లో చదువుకోవలసిన విద్యార్థులకు తేది: 29-10-2024 వ తేది వరకు గడువు పొడగించడం జరిగింది. ఈ గడువు లోగా దరఖాస్తు చేసుకోవాలని, మరియు ఎంపికైన విద్యార్థులకు 20 లక్షల రూపాయలు మంజూరు చేస్తామని ఆసక్తి గల యస్సీ విద్యార్థులు ఇట్టి సదవకాశమును వినియోగించుకోగలరని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

అభ్యర్థుల అర్హతలు: – (1) తెలంగాణా చెందిన యస్సీ కులమునకు చెందినవారై ఉండాలి. (2). సంవత్సర ఆదాయము 3.00 లక్షలకు మించ కుండ ఉండాలి. (3). పి.జి చదవడానికి పోస్ట్ గ్రాజువేషన్ లో మొదటి మార్కులు వచ్చి ఉండాలి.(4). TOEFL/IELTS/GRE/GMAT నందు అర్హత కలిగి ఉండాలి. (5). పాస్ పోర్ట్ నందు విసా అర్హత కలిగి ఉండాలి. (6). విదేశీ విశ్వ విద్యాలయము నందు అడ్మిషన్ పొంది ఉండాలి. (7). ఒక కుటుంబం నుండి ఒక్కరు మాత్రమే ఈ పథకము నకు అర్హులు. కావున జిల్లాలోని అర్హులైన యస్సీ విద్యార్థులు ఈపాస్ వెబ్ సైట్లో www.telangana.epass.cgg.gov.in లో ధరఖాస్తు చేసుకోవాలని, నిర్దిష్టమైన ఫార్మాట్లో అవసరమైన డాక్యుమెంట్లతో విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవాలని ఈ పథకం నకు సంబంధించిన పూర్తి వివరాలు ఈపాస్ వెబ్ సైట్లో లో అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు.

# మన్ననలు పొందేలా అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించాలి: డిఎస్పీ లింగయ్య

### – గ్రామాలలో క్రైం ప్రివెన్షన్ పై దృష్టి పెట్టాలి
### – వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ ను సందర్శించిన డిఎస్పీ

నర్వ, అక్టోబర్ 15 (తీన్మార్ న్యూస్): వార్షిక తనిఖీలలో భాగంగా మంగళవారం డి.ఎస్.పి లింగయ్య మక్తల్ నియోజకవర్గ పరిధిలోని నర్వ మండల పోలీస్ స్టేషన్ సందర్శించి స్టేషన్ రికార్డ్స్ ను,పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం పోలీసు అధికారులు సిబ్బందితో ముఖాముఖి నిర్వహించారు. పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉన్నాయ అని తెలుసుకొని సర్వీస్ కు సంబంధించిన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. విధినిర్వహణలో పోలీస్ అధికారులు సిబ్బంది పోటీపడి విధులు నిర్వహించాలని, అంకిత భావంతో విధులు నిర్వహించే వారికి రివార్డులు అవార్డులు ప్రతినెలా ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. మరియు ఎవరికీ కేటాయించిన విధులు వారు బాధ్యతా నిర్వహించాలని, సిబ్బంది యొక్క వివరాలు, వారు నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. వర్టికల్ వారిగా అధికారులు సిబ్బంది విధులు నిర్వహించాలని ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. ప్రజలతో మరియు పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని ఫిర్యాదుదారులందరికీ ఒకే రకమైన సేవలు అందించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ జిల్లా పరిధిలోనే ఉండి విధులు నిర్వహించాలని, సమయం దొరికినప్పుడు ఫ్యామిలీతో సంతోషంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. ప్రతిరోజు పోలీసు అధికారులు సిబ్బంది సమయం దొరికినప్పుడు వ్యాయామం, యోగ, ధ్యానం, వాకింగ్ చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ నీట్ టర్న్ అవుట్ కలిగి ఉండి, మంచి క్రమశిక్షణ సమయపాలన పాటించాలని లీడర్షిప్ లక్షణాలు కలిగి ఉండాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో 5%0% ఇంప్లిమెంటేషన్ ని పరిశీలించి ఫైలు సక్రమమైన పద్ధతిలో ఉంచాలని సూచించారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏ తరహా కేసులు ఎక్కువ నమోదవుతున్నాయి అడిగి తెలుసుకున్నారు. గత మూడు సంవత్సరాల నుండి నమోదవుతున్న కేసుల గురించి కంపారిటివ్ స్టేట్మెంట్ ను పరిశీలించి, మరియు అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. రౌడీలు, కేడీలు, సస్పెక్ట్స్ మరియు సంఘ విద్రోహ



శక్తులపై నిరంతరం నిఘా ఉంచి, వారి కదలికలను గమనించాలని తెలిపారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. విధినిర్వహణలో రోల్ క్లారిటీ, గోల్ క్లారిటీ ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలని సూచించారు. ప్రజల రక్షణ గురించి ఎల్లవేళలా అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలన్నారు, సిసీటిఎన్ఎస్ ప్రతి ఫైల్ ను ఏ రోజుకు ఆ రోజు అప్డేట్ చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. యఫ్.ఐ.అర్ లను, సిడిఎఫ్, పార్ట్-1, పార్ట్-2 రిమాండ్ సిడి, ఛార్జ్ షీట్, కోర్టు డిస్పోజల్ ఆన్లైన్ లో ప్రతి రోజు ఎంటర్ చేయలని ఆదేశించారు. అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి క్రైమ్ రేటు తగ్గించాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇంప్టిగేషన్ ఉండాలని కేసులలో శిక్షల శాతం పెంచాలని సూచించారు. అధికారులు సిబ్బంది ప్రొయాక్టివ్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని డిఎస్పీ లింగయ్య తెలిపారు. గ్రామాలలో పూర్తి సమాచారాన్ని విపిఓ పోలీస్ అధికారులు తెలుసుకొని ఉండాలని, వారంలో రెండు మూడు సార్లు సంబంధిత గ్రామాలను సందర్శించి ప్రజలకు ఉన్న సమస్యలపై ఆరా తీయాలన్నారు, నేరం జరిగాక ఛేదించే కన్న నేరాలు జరగకుండా ముందస్తుగా గుర్తించి నేరాలు జరుగకుండ చూసుకోవాలని అన్నారు. సైబర్ నేరాల గురించి, మాదక ద్రవ్యాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే బాల్యవివాహాల వల్ల జరిగే నష్టాల గురించి యువతకు అవగాహన కల్పించాలని అన్నారు. పాత కొత్త నేరస్థుల పై నిఘా ఉంచాలని, గ్రామాలలో జరిగే నేరాలను ముందస్తుగా పసి గట్టి సంబంధిత అధికారులకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమం ఎస్సై కురుమయ్య ఏఎస్సై మన్యం,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాలికలు చదువులో రాణించాలి

### జిల్లా సంక్షేమ అధికారి చిన్నయ్య





జయశంకర్ భూపాలపల్లి జిల్లా, అక్టోబర్ 15 (తీన్మార్ న్యూస్): బాలికలు చదువులో రాణించాలని జిల్లా సంక్షేమ అధికారి చిన్నయ్య అన్నారు అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బేటి బచావో – భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా సుభాష్ కాలనీ అంగన్వాడి సెంటర్లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం డిడబ్ల్యూ మాట్లాడుతూ ఆడపిల్లలపై ఉండే వివక్షత హింస బాల్యవివాహాల వల్ల జరిగే నష్టాలు గురించి వివరించారు సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర గొప్పదని, మహిళలు నేడు పురుషులకు సమానంగా రాణిస్తున్నారని, ఆడపిల్లలకు చిన్న వయసులోనే వివాహాలు చేసి ఇబ్బందులకు గురి చేయొద్దని, ఇద్దరు ఆడపిల్లలు ఉన్న తల్లిదండ్రులు సుకన్య సమృద్ధి యోజన పథకమును ఉపయోగించుకోవాలని 18 సంవత్సరాలలోపు పిల్లలకు ఏమైనా సమస్యలు వస్తే 1098 నెంబర్ ని ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ అనూష అకౌంటెంట్ సురేష్ సూపర్వైజర్స్ అరుణ, రజిత చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ తిరుపతి కేస్ వర్కర్స్ కళావతి సాయిరాం అంగన్వాడి టీచర్ వసంత మహిళలు తదితరులు పాల్గొన్నారు

# పత్తి కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, అక్టోబర్ 15 (తీన్మార్ న్యూస్): పత్తి కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయపు కాన్ఫరెన్స్ హాల్లో పత్తి కొనుగోలు ప్రక్రియపై మార్కెటింగ్, సహకార, సిసిఐ, పోలీస్,అగ్నిమాపక, వ్యవసాయ కాటన్ మిల్లుల యజమానులతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పత్తి కొనుగోలు ఏర్పాట్లకు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పత్తి కొనుగోలు సీజన్ ప్రారంభం అవుతున్నదని సిసిఐ ద్వారా కొనుగోలు చేయుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నవంబర్ మొదటి వారం నుండి పత్తి కొనుగోలు కేంద్రాలకు వస్తుందని తెలిపారు. జిల్లాలో 93 వేల ఎకరాలలో పత్తి సాగు జరిగిందని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పత్తి కొనుగోలు సజావుగా, సక్రమంగా సాగేందుకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలో ఐదు పత్తి మిల్లులు ఉన్నాయని రైతులు విక్రయాలు చేసేందుకు దగ్గరలో ఉన్న మిల్లులకు ట్యాగింగ్ చేయాలని తెలిపారు. కొనుగోలు చేసిన పత్తి నిల్వ ఉంచేందుకు గోదాములను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ నెల 25 వ తేదీ వరకు పత్తి కొనుగోళ్ళు ప్రారంభించాలని ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కొనుగోలు జరపాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. సీసీఐ ద్వారా మాయిచ్చర్ మిషన్, సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని పోలీస్ శాఖకు సూచించారు. పత్తి కొనుగోలు కేంద్రాల్లో స్థానిక పోలీస్ అధికారుల నెంబర్లు, అత్యవసర నంబర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. తూనికలు కొలతలు శాఖ ద్వారా ప్రతి కొనుగోలు కేంద్రాలలో కాంటాలకు స్టాంపింగ్ చేయాలని ఆదేశించారు. గోదాములు, మిల్లుల వద్ద అగ్నిపాక శాక ద్వారా అగ్నిప్రమాదాలు జరగకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని అన్నారు. కొటేల్లి యాప్ ను రైతులు డౌన్లోడ్ చేసుకోవాలని, రైతుల ఖాతాలలో డబ్బులు జమ ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. మద్దతు ధర 7521 రూపాయలుగా ప్రకటించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. యాప్ గురించి వ్యవసాయ శాఖ అధికారులు పంచాయతీ కార్యదర్శులు ద్వారా గ్రామస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, ఆదనపు ఎస్పీ బోనాల కిషన్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సందాని, వ్యవసాయశాఖ అధికారి విజయ భాస్కర్,జిన్నింగ్ మిల్లుల యజమానులు తదితరులు పాల్గొన్నారు

# వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

### విధుల పట్ల పోలీసు అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలి

వనపర్తి నియోజకవర్గం, అక్టోబర్ 15 (తీన్మార్ న్యూస్): వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం వనపర్తి జిల్లా పరిధిలోని కొత్తకోట పోలీస్టేషన్ నీ వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ సందర్శించి స్టేషన్లో రికార్డ్స్ ను, పరిసరాలను తనిఖీ చేసి పోలీస్టేషన్ రిసెప్షన్, లాకప్ ,మెన్ బ్యారేక్, టెక్నికల్ రూం, పరిసరాలను పరిశీలించారు. పోలీస్టేషన్ పరిధిలో ఎక్కువగా ఎలాంటి నేరాలు జరుగుతున్నాయి, ఏ ఏ ప్రాంతాలలో నేరాలు, రోడ్ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి, ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు వివరాలు, నేరస్థుల ప్రస్తుత పరిస్థితులు ఏవిధంగా ఉన్నవి తదితర వివరాలను పెండింగ్ లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను కొత్తకోట ఎస్సై మంజునాథ్ రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. పోలీస్టేషన్ ఆవరణంలో ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విధుల పట్ల అంకితభావం ఉండాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. న్యాయబద్ధంగా చట్టాన్ని అమలు చేయడం పోలీసుల బాధ్యతని ముందుగా చట్టాలను స్వయంగా పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలన్నారు. కొత్తకోట పట్టణంలో అనుమానిత వ్యక్తులు ఎప్పుడు కనిపించినా వెంటనే తనిఖీ చేయాలని సూచించారు. అక్రమ మార్గంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు పాల్పడకుండా పటిష్టంగా పెట్రోలింగ్ నిర్వహించాలని పేర్కొన్నారు.





డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి ప్రమాదాల నివారించడానికి కృషి చేయాలని తెలిపారు. ఆర్థిక నేరాలకు కట్టడి చేయడానికి సీసీ టీవీ కెమెరాలు అమర్చే విధంగా ప్రజలకు చైతన్య పరచాలని పేర్కొన్నారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే ఆయా పోలీస్ స్టేషన్ ల సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించేలా చూడాలని, అలాగే బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించేటట్లు ఆయా సిబ్బంది ద్వారా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు లాడ్జిలు మరియు పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణ గురించి గ్రామాలలో పట్టణాలలో మరియు ప్రజలకు ప్రజాప్రతినిధులకు యువకులకు గ్రామాల విపిఓలు, పోలీస్ అధికారులు, సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉన్నాయ అని అడిగి తెలుసుకొని సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. విధినిర్వహణలో పోలీస్ అధికారులు సిబ్బంది పోటీపడి విధులు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, కొత్తకోట ఇన్చార్జ్ ఇన్స్పెక్టర్, శివ కుమార్, కొత్తకోట ఎస్సై మంజునాథ్ రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మత్స్యకారుడి కుటుంబానికి ఆర్థిక సాయం

### – అందజేసిన శ్రీ మిత్ర ఫౌండేషన్ చైర్మన్ అట్టెం రమేష్ ముదిరాజ్

చిట్యాల, అక్టోబర్ 15 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల పరిధిలోని జూకల్ గ్రామానికి చెందిన డబ్బాల దేవేందర్ మత్స్య కారుడు అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న శ్రీ మిత్ర ఫౌండేషన్ చైర్మన్ అట్టెం రమేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి 10, 000 (పదివేయిలు రూపాయలు) మరియు ఇరవై ఐదు కిలోల బియ్యం, ఐదు కిలోల వంట నూనె అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ మిత్ర ఫౌండేషన్ చైర్మన్ అట్టెం రమేష్ ముదిరాజ్ మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో ఉన్న మత్స్య కారులకి శ్రీ మిత్ర ఫౌండేషన్ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు రామన్న, నరసయ్య, మొగిలి,



సమ్మయ్య,శంకర్, చంద్రయ్య, మండల యూత్ అధ్యక్షులు వెంకటేష్ మరియు సొసైటీ డైరెక్టర్ లు, మత్స్య కారులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా సి.శశిధర్

### బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ ఆధ్వర్యంలో సన్మానం

ఆత్మకూర్, అక్టోబర్ 15 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీ నూతన కమిషనర్గా సి శశిధర్ ఆదివారం రోజు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంగళవారం రోజు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నూతన కమిషనర్ కు ఆత్మకూరు మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రి రవి కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్లు చెన్నయ్య,



మహేశ్వరి, పోషన్న, యాదమ్మ, నాగేంద్రం, నాగలక్ష్మి, తబ్బాసుం మోసిన్, కోఆప్షన్ సభ్యులు ఎండి రియాజ్ ఆలీ, కిషన్ చంద్ మరియు మున్సిపల్ సిబ్బంది ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సమీకృత గురుకుల పాఠశాలకు భూమిని పరిశీలించిన కలెక్టర్





హనుమకొండ జిల్లా, అక్టోబర్ 15 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా పరకాల మండలం రాజిపేట వద్ద సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణం కోసం గుర్తించిన ప్రభుత్వ భూమిని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మంగళవారం పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణం కోసం అధికారులు 19 ఎకరాల 34 గుంటల ప్రభుత్వ భూమిని గుర్తించగా ఆ స్థలాన్ని రెవెన్యూ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.

ప్రభుత్వ భూమికి సంబంధించిన వివరాలను ఆర్డీవో డాక్టర్ కె.నారాయణ, తహసిల్దార్ భాస్కర్ లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సమీకృత గురుకుల పాఠశాల స్థలంతో పాటు రహదారి, ఇతర సౌకర్యాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ ప్రావీణ్య మీడియాతో మాట్లాడుతూ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరయ్యాయని, ఇందులో పరకాల నియోజకవర్గం పరకాల మండలానికి ఒక స్కూలును ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణానికి 19 ఎకరాల 34 గుంటల ప్రభుత్వ భూమిని గుర్తించినట్లు పేర్కొన్నారు. సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణానికి గుర్తించిన ప్రభుత్వ భూమికి నిర్ణయించిన హద్దులను పరిశీలించినట్లు తెలిపారు. త్వరలోనే రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా సమీకృత గురుకుల పాఠశాల ఏర్పాటుకు నిర్మాణ పనుల ప్రారంభోత్సవం జరగనుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, పరకాల మున్సిపల్ కమిషనర్ నరసింహ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పరకాలలో ఏబిసి సెంటర్ ఏర్పాటు





## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

పరకాల నియోజకవర్గం, అక్టోబర్ 15 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా పరకాలలో యానిమల్ బర్త్ కంట్రోల్(ఏబీసీ) సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. మంగళవారం హనుమకొండ జిల్లా పరకాలలోని ప్రభుత్వ పశు వైద్యశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పశు వైద్యశాలలో విధులు నిర్వర్తిస్తున్న వైద్యులు, సిబ్బంది గురించి వివరాలతో పాటు పశువులకు అందిస్తున్న వైద్య సేవలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పశువులకు అవసరమయ్యే శస్త్ర చికిత్సలు ఎక్కడ నిర్వహిస్తున్నారనే వివరాలను స్థానిక పశు వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ పశుసంవర్ధక, మున్సిపల్ శాఖల ఆధ్వర్యంలో యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఏబీసీ సెంటర్ ఏర్పాటుకు తగిన స్థల సేకరణ, సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. పశు వైద్యశాల భవన మరమ్మతుల కోసం ప్రతిపాదనలు అందజేయాలన్నారు. ఈ సందర్భంగా పరకాల ఆర్డీవో డాక్టర్ కె.నారాయణ, తహసిల్దార్ భాస్కర్, జిల్లా పశు సంవర్ధక శాఖ ఏడి డాక్టర్ శ్రీనివాస్, పరకాల పశుసంవర్ధక శాఖ ఏడి డాక్టర్ విజయ భాస్కర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ జిల్లా, అక్టోబర్ 15 (తీన్మార్ న్యూస్): జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియకు సంబంధించి సిసిఐ, వ్యవసాయ, మార్కెటింగ్, తూనికలు, కొలతలు, పోలీస్, రవాణా, తదితర శాఖల అధికారులతో పాటు జిన్నింగ్ మిల్లుల యజమానులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎంతమంది పత్తి రైతులు ఉన్నారు, ఎంత విస్తీర్ణంలో పత్తి సాగు అయ్యింది, గతంలో ఏవైనా ఇబ్బందులు తలెత్తయా, ఆయా శాఖలు సమన్వయంతో కొనుగోలు ప్రక్రియ, తదితర వివరాలను ఆయా శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రైతుల నుండి జిన్నింగ్ మిల్లులకు పత్తి వస్తుందని, కానీ వస్తున్న పత్తిలో తేమశాతం ఎక్కువగా ఉ ంటుందని, నవంబర్ మొదటి వారంలో నుండి అయితే రైతుల నుండి అధిక శాతం పత్తి వస్తుందని జిన్నింగ్ మిల్లుల యజమానులు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో ఈనెల మూడో వారం నుండి పత్తి కొనుగోలు ప్రక్రియను ప్రారంభించాలన్నారు. పత్తి కొనుగోలు ప్రక్రియకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పత్తి కొనుగోళ్లకు సంబంధించి సందేహాల నివృతి కోసం టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులో ఉండాలన్నారు. పత్తి కొనుగోళ్లకు సంబంధించి పత్తి కొనుగోలు ఎప్పటినుండి ఎప్పటి వరకు చేపట్టే సమయం వివరాలను తెలిపేలా కరపత్రాల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పత్తిని ఆరబెట్టి తేమశాతం లేకుండా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జిన్నింగ్ మిల్లులకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పత్తి కొనుగోళ్లకు సంబంధించి విస్తృత ప్రచారాన్ని కల్పించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పత్తి విక్రయించిన రైతులు బ్యాంకు ఖాతాలకు అనుసంధానమైన తమ ఆధార్ కార్డును ఏఈఓలు సేకరించే విధంగా చూడాలని వ్యవసాయ శాఖ జేడీ రవీందర్ సింగ్ సూచించారు. పత్తి కొనుగోలు ప్రక్రియకు సంబంధించి రైతులకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. జిన్నింగ్ మిల్లుల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని యజమానులకు సూచించారు. పత్తి కొనుగోలుకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను చేయాలని, అందుకు తగిన చర్యలను తీసుకోవాలని అన్నారు. వర్షాలు పడుతున్నందున ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి అనురాధ, సీసీఐ వరంగల్ మేనేజర్ జితేందర్, ఎంవీఐ వేణుగోపాల్, ఇతర శాఖల అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



వరంగల్ జిల్లా, అక్టోబర్ 15 (తీన్మార్ న్యూస్): ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలందించుటకు కృషి చేయాలనీ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా చెప్పారు. మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి విజిలెన్స్ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలను తప్పక పాటించాలని కలెక్టర్ చెప్పారు. జిల్లాలోని 2 లక్షల 66 వేల 664 లబ్ధిదారులకు 509 రేషన్ షాపులలోద్వారా ప్రతినెల నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్నట్లు సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ తెలిపారు. జిల్లాలోని 919 అంగన్వాడి సెంటర్ల ద్వారా ఆరోగ్య లక్ష్మి పథకం క్రింద గర్భిణి బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా జిల్లాలో ప్రజలకు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలకు బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆశయాల కు అనుగుణంగా ఆహార భద్రతా చట్టం ప్రకారం నాణ్యమైన బియ్యం, నిత్యావసర సరుకులు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాల న్నారు. ఫోర్టిఫైడ్ బియ్యం వినియోగం కారణంగా మహిళల్లో ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లల్లో రక్తహీనత, పౌష్టికాహార లోపం అధిగమించవచ్చన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేస్తున్న ఫోర్టిఫైడ్ బియ్యం ప్రయోజనాలు ప్రజలకు తెలియజేసి, వాటిని వినియోగించేలా అవగాహన కలిగించాలన్నారు. ఎం.ఎల్.ఎస్. పాయింట్ల వద్ద ఖచ్చితమైన తూకం ఉండేలా చూడాలన్నారు. థంబ్ వేసిన వెంటనే డీలర్లకు రేషన్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాల న్నారు. ప్రజలకు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలకు బియ్యం, నిత్యావసర సరుకుల పంపిణీ, వినియోగంపై పటిష్టమైన నిఘాతో తనిఖీలు చేయాలన్నారు. ఇందుకోసం పౌర సరఫరాలు, రెవిన్యూ, ఫుడ్ సేఫ్టీ, తూనికలు కొలతలు అధికారుల ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలు అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలు, వసతి గృహాలలో ఆహారం నాణ్యతలు తరచూ తనిఖీలు చేయాలనీ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అవకతవకలకు పాల్పడిన ఏడుగురు రేషన్ డీలర్లుపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు రేషన్ దుకాణాలను సీజ్ చేయడం జరిగిందని అన్నారు. విజిలెన్స్ కమిటి సభ్యులు హాస్టళ్లు తనిఖీ చేసి మెనూ పాటిస్తున్నారా లేదా పరిశీలన చేయాలని కలెక్టర్ సూచించారు. కమిటి సభ్యులు చేసిన సలహాలు, సూచనలు పరిగణలోకి తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా పౌర సరఫరాల అధికారి ఉమారాణి, డిఆర్డిఓ కౌసల్యాదేవి, జడ్పీ సిఈఓ రామి రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, జిల్లా పౌర సరఫరాల శాఖ డియం సంధ్యారాణి, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, రేషన్ దుకాణ డీలర్ సంఘ కార్యదర్శి దామోదర్, ఉపాధ్యక్షులు రాంచంద్రు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో వసతుల కల్పనకు చర్యలు చేపట్టాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య





హనుమకొండ జిల్లా, అక్టోబర్ 15 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీటి సౌకర్యం కల్పించడంతో పాటు టాయిలెట్ల మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంతో పాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ పరిశీలించారు. విద్యా వనరుల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలకు పంపిణీ చేయాల్సిన పాఠ్యపుస్తకాల గురించి కలెక్టర్ ఎంఈఓ విజయ్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జడ్పీ ఉన్నత పాఠశాలలో తాగునీరు, టాయిలెట్స్, మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. వాటి గురించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో తాగునీరు, టాయిలెట్స్ మరమ్మత్తు పనులను త్వరగా పూర్తి చేయాలని ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులకు సూచించారు. వాటి పనులను మొదలుపెట్టి త్వరగా పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతతో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో పలు పాఠశాలల, ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్









మహబూబాబాద్ జిల్లా, అక్టోబర్ 15 (తీన్మార్ న్యూస్): మంగళవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కురవి మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, ఆశ్రమ హై స్కూల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర, బల్పాల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్ వాడి కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దసరా సెలవులు ముగిసినందున విద్యార్థిని, విద్యార్థులు పాఠశాలలకు, హాస్టళ్లకు వస్తున్న క్రమంలో తరగతి గదులు, హాస్టల్ రూమ్స్, డైనింగ్ హాల్స్, స్టడీ రూమ్స్, మరుగు దొడ్లు, త్రాగు నీరు, విద్యుత్, తదితర అన్ని సౌకర్యాలు సిద్ధంగా ఉంచాలనీ వార్డెన్లు, ప్రిన్సిపల్ లను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని, ఇన్ పేషంట్స్, ఔట్ పేషెంట్స్, వివరాలు సేకరించి జ్వరం సర్వే నిర్వహించాలని, గ్రామ స్థాయిలో ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎం లు ఇంటింటి సర్వే నిర్వహించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్న పిల్లలకు, శ్యామ్, మ్యామ్, వారికి పౌష్టిక ఆహారం అందించాలని, విలేజ్ హెల్త్ ప్రోగ్రాం నిర్వహించి, గ్రామాల్లో ఆరోగ్యం, పరిశుభ్రత, పరిరక్షణ పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల ప్రత్యేక అధికారులు ప్రతీ రోజు పాఠశాలలు, వసతి గృహాలు తనిఖీలు నిర్వహించాలని, విద్య, వైద్యం, సానిటేషన్, ఆరోగ్యం తదితర సౌకర్యాలపై ప్రతిరోజు నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.

# కళా నైపుణ్యాల ప్రతిభను వెలికి తీసేందుకే కళా ఉత్సవ్ పోటీలు

జనగామ జిల్లా, అక్టోబర్ 15 (తీన్మార్ న్యూస్): విద్యార్థుల్లోని వివిధ కళా నైపుణ్యాల ప్రతిభను తెలుసుకోవడానికి, వారిని ప్రోత్సహించేందుకు కళా ఉత్సవ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రాము తెలిపారు. ఎన్సీఈఆర్టీ (ఢిల్లీ), రాష్ట్ర విద్యా శాఖ%�డ%సమగ్ర శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో 'కళా ఉత్సవ్-2024' వేదికగా జిల్లా స్థాయిలో ఈ నెల 17,18హొ తేదిల్లోహొజనగాం లోని ఏకశిలా బీఈడీ కాలేజీలోహొఈ కళా ఉత్సవ్ పోటీలుహొనిర్వహించడం జరుగుతుందన్నారు. స్వర సంగీతం (గానం), వాయిద్య సంగీతం, నృత్యం, థియేటర్ (నాటకం), దృశ్యకళ, సాంప్రదాయక కథలు చెప్పడం వంటి 6 అంశాలపై కళా ఉత్సవ్ పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. ఉప అంశాలుగా జానపద, గిరిజన, సాంప్రదాయ, దేశభక్తి, ఆధ్యాత్మిక, డోల్, డోలక్, డ్రాయింగ్, పెయింటింగ్, ఏక పాత్రాభినయం లాంటి ఇతర ప్రదర్శనలు కూడా ఉంటాయన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో 9 నుంచి ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం చదివే విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. ఈ నెలాఖరులో రాష్ట్ర స్థాయి పోటీలు, నవంబర్ లో జాతీయ స్థాయి కళా ఉత్సవ్ పోటీలు ఉంటాయని వెల్లడించారు. విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనేలా ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్ లు చర్యలు తీసుకోవాలని డీఈవో కోరారు.

# వనపర్తి పట్టణంలో హెూటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

వనపర్తి నియోజకవర్గం, అక్టోబర్ 15 (తీన్మార్ న్యూస్): వనపర్తి పట్టణంలో పాలిటెక్నిక్ రోడ్డు కోట మైసమ్మ ఎదురు గల్లీలో నూతనంగా ఏర్పాటుచేసిన స్కై.7 హెూటల్ నీ వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తోడి మేఘారెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఉద్యోగ కల్పనతో పాటు స్వయం ఉపాధి పైన కూడాదృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. వనపర్తి పట్టణంలో బట్టల వ్యాపార సముదా యాలు ఇలాంటి నూతన హెూటల్ ప్రారంభించడం పట్టణాభివృద్ధి లో భాగమేనని ఆయన అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పట్టణ మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.



# ట్రాక్ పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయాలి

**- భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అనుసరించాలి : దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్**



హైదరాబాద్: రైల్వేలో ఇటీవల చోటుచేసుకున్న అవాంఛనీయ సంఘటనల దృష్ట్యా ఆర్పీఎఫ్, జీఆర్పీ బృందాల సహాయంతో ట్రాక్ పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయాలనీ, భద్రతపై అప్రమత్తమైన విధానాన్ని అనుసరించాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ అధికారులకు సూచించారు. సోమవారం సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో జోన్ వ్యాప్తంగా రైల్వే కార్యకలాపాల నిర్వహణలో భద్రతపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగర్వాల్‌తో పాటు వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులు పాల్గొన్నారు. సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు , గుంటూరు, నాందేడ్ మొత్తం ఆరు డివిజన్‌లకు చెందిన డివిజనల్ రైల్వే మేనేజర్‌లు (డీఆర్ఎంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

సేఫ్టీ డ్రైవ్‌లు, తరచుగా క్షేత్రస్థాయి తనికీలు నిర్వహించాలనీ, లోకో పైలట్లు, అసిస్టెంట్ లోకో పైలట్లు, గార్డులు, ముఖ్యంగా ట్రాక్‌మెన్‌లతో సహా భద్రతా సంబంధిత సిబ్బందికి సలహాలు ఇవ్వాలనీ, ట్రాక్‌ల వెంట పెట్రోలింగ్ చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రైళ్లను నడిపేందుకు సురక్షితమైన పని పద్ధతులను అనుసరించాలని ఆయన క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు. జోన్‌లో రైళ్లలో పొగను గుర్తించే పరికరాలు, అగ్నిమాపక పరికరాలు మొదలైన భద్రతా వస్తువుల లభ్యతను ఆయన సమీక్షించారు. ఎలాంటి అత్యవసరమైనా సరిపడా నిల్వలు ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు.

జనరల్ మేనేజర్ ప్రయాణికుల ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ "రైల్ మదద్"ని కూడా సమీక్షించారు . వీలైనంత త్వరగా ప్రయాణికుల ఫిర్యాదులను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సిబ్బందిపై అధిక పని వేళలను తగ్గిస్తు సురక్షితమైన పని పరిస్థితులు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకొని వారి పనివేళలపై ముందస్తు ప్రణాళికలను రూపొందించాలని ఆదేశించారు. ఎల్‌సీ గేట్లను మూసివేసిన పరిస్థితుల్లో వాటిని అతిక్రమించకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ లెవల్ క్రాసింగ్ గేట్ల వద్ద అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. లెవల్ క్రాసింగ్ గేట్ల తొలగింపుపై పరిస్థితిని సమీక్షించారు వాటి తొలగింపునకై అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత డివిజనల్ రైల్వే మేనేజర్లను ఆదేశించారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీగా మహిళకు అవకాశం కల్పించాలి

**- టీపీసీసీ అధ్యక్షుడిని కోరిన మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శోభారాణి**

జగిత్యాల: గత కొన్నేళ్లుగా కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తు ,ప్రజా జీవితంలో కొనసాగుతున్న సీనియర్ మహిళా నాయకురాలినైన నాకు త్వరలో జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అవకాశం కల్పించాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను మాజీ సర్పంచ్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి తాటిపర్తి శోభారాణి కోరారు. ఈమేరకు శోభారాణి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ ను సోమవారం కలిసి వినతిపత్రం సమర్పించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి విషయంలో పార్టీ ఒక కమిటీ వేస్తుందని అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని అభ్యర్థి ఎంపిక చేస్తామని, పార్టీ కోసం కష్టపడ్డ వారికి తగిన గుర్తింపు ఉంటుందని టీపీసీసీ అధ్యక్షులు చెప్పారని శోభారాణి తెలిపారు. ఈసందర్భంగా శోభారాణి మాట్లాడుతూ

వచ్చే ఏడాదిలో జరుగబోయే కరీంనగర్ -మెదక్- నిజామాబాద్-ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగానున్నాయని దానిలో పోటీకి పార్టీ సహకరించేలా చూడాలని కొరానని చెప్పారు. మహిళగా మూడు దశబ్ధాలుగా పార్టీకోసం కష్టపడుతున్న నాకు కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించాలని టీపీసీసీ అధ్యక్షుడికి విజ్ఞప్తి చేశానన్నారు.మాది రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబమని చెప్పారు.నా భర్త కరుణాకర్ రెడ్డి 1988 - 1995 వరకు బతికేపల్లి సర్పంచ్ గా,2001-2006 వరకు లో జగిత్యాల జిల్లా పెగడపల్లి ఎంపిపిగా పనిచేశారని గుర్తు చేశారు. అలాగే నేను

1995 -2000 వరకు పెగడపల్లి జెడ్పిటిసిగా, 2019 -2024 వరకు పెగడపల్లి మండలం బతికేపల్లి సర్పంచ్ గా ప్రజా జీవితంలో ఉన్నామని వివరించారు.ప్రస్తుతం రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యాదర్శి గా పనిచేస్తూ రాష్ట్ర మహిళా. కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇచ్చిన కార్యక్రమంలో పాల్గొంటూ, పార్టీ పటిష్ఠతకు కృషి చేస్తున్నానని చెప్పారు. చిన్న తనంలో ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల పోస్టర్లు అంటించడం, కరపత్రాలు పంచడం వంటి ప్రచారంలో పాల్గొన్నానని శోభారాణి పేర్కొన్నారు. అధికారంలో, ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పిలుపు ఇచ్చిన ఏ కార్యక్రమలోనైన పాల్గొన్నానని, పార్టీ కోసం అంకితభావంతో పనిచేశానని చెప్పారు.1999లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని చొప్పదండీ అసెంబ్లీ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నానని పార్టీ నిర్ణయం మేరకు తప్పుకుని అప్పటి ఎమ్మెల్యే అభ్యర్థి విజయానికి పాటుపడ్డానని శోభారాణి వివరించారు.

ఏనాడు నామినేటెడ్ పదవుల కోసం ఆరాటపడలేదని ,సీనియర్ కాంగ్రెస్ నాయకురాలిగా,కాంగ్రెస్ పార్టీలో కష్టపడే మహిళా నేతగా రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకాశం కల్పించాలని కోరుతూ టీపీసీసీ అధ్యక్షుడిని కలిసి వినతిపత్రం ఇచ్చానని శోభారాణి తెలిపారు.

# "గోసంగికుక్కల్లారా.. మీ ప్రాణం మా చేతుల్లోనే.."

**- బతుకమ్మ ఆడుతుంటే కులంపేరుతో దూషించారని పోలీస్‌స్టేషన్‌లో బాధితుల ఫిర్యాదు**

**- నిజామాబాద్ జిల్లా బాల్కొండలో ఘటన**



బాల్కొండ: 'గోసంగి కుక్కల్లారా.. ఎంగిలి ఆకుల మీద మెతుకులు ఏరుకొని తినేవారు.. మీరు మా ఊర్లో ఉండటంతో బస్సాపూర్ గ్రామాన్ని గోసంగి బిచ్చగాళ్ల గ్రామం అంటున్నారని' కులంపేరుతో బూతులు తిడుతూ దూషించారని గోసంగి సామాజిక తరగతికి చెందిన సభ్యులు సోమవారం నిజామాబాద్ జిల్లా బాల్కొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమను దూషించి, దాడి చేసిన మున్నూరుకాపు సామాజిక తరగతికి చెందిన వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ ఘటనపై గోసంగి సంఘం జిల్లా అధ్యక్షు లు ఈర్నాల వినోద్ కుమార్ మాట్లాడుతూ.. బస్సాపూర్ గ్రామంలో ఆది వారం అంబేద్కర్ సంఘం ఎదుట బతుకమ్మ ఆడుతున్న గోసంగి మహిళ లపై మున్నూరుకాపు సామాజిక తరగతికి చెందిన పలువురు వ్యక్తులు వచ్చి దూషించి దుర్భాషలాడి మహిళలని చూడకుండా దాడి చేసినట్టు తెలిపారు. బతుకమ్మ ఆడుతున్న తమను హేళన చేస్తూ కులం పేరుతో దూషించినట్టు మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. గొడవలు వద్దని వారించినా వినకుండా దాడి చేశారని, ఈ క్రమంలో పలువురికి గాయాలైనట్టు చెప్పారు. 'మీ ప్రాణం మా చేతుల్లోనే ఉంది' అంటూ బెదిరింపులకు దిగినట్టు వాపో యారు. గ్రామంలో ఉన్న గోసంగి కులస్తులకు రక్షణ కల్పించాలని, కులం పేరుతో మహిళలను దూషించిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బస్సాపూర్ గ్రామంలోని గోసంగి కులానికి చెందిన వారికి జిల్లా గోసంగి సంఘం అండగా నిలుస్తుందన్నారు.

# ఈ వారంలోనే మహారాష్ట్ర, జార్ఖండ్ నోటిఫికేషన్

న్యూఢిల్లీ: భారతదేశంలో మరో మినీ ఎన్నికల సమరానికి వేళ అయ్యింది. దేశంలోనే జీఎస్డీపీ, జీడీపీలో నెంబర్ వన్ గా ఉన్న మహారాష్ట్రతో పాటు ఝార్ఖండ్ రాష్ట్రానికి అసెంబ్లీ ఎన్నికలు జరగను న్నాయి. దీంతో ఆయా రాష్ట్రాల్లో ఎన్నికల సందడి నెలకొంది. రాజకీయ ప్రసంగాలు, నేతల ప్రచారాలు, కౌంటర్లు, ప్రతి కౌంటర్లతో వేడి వాతావరణం సంతరించుకోనుంది.ఈ మేరకు భారత ఎన్నికల సంఘం (సీఈసీ) ఈ వారం ఎన్నికల నోటిఫికేషన్ ను ప్రకటించే అవకాశం ఉందని అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఇక వచ్చే నెలలో అంటే నవంబర్ రెండోవారం కానీ మూడో వారంలో కానీ ఎన్నికలు నిర్వహిం చనుంది కేంద్ర ఎన్నికల సంఘం. ఈ క్రమంలోనే షెడ్యూల్ ఖరారు చేసేందుకు కసరత్తులు చేస్తున్నట్లు తెలుస్తోంది.ఉత్తర్‌ప్రదేశ్‌లోని రాయబ రేలీ పాటు వయనాడ్ సీట్ గెలిచిన రాహుల్ గాంధీ, వయనాడ్ స్థానాన్ని వదులుకున్నారు. దీంతో ఆ స్థానం ఖాళీగా మారింది. అయితే ఇది దక్షిణ భారతంలోని కేరళలో ఉంది. ఈ స్థానాన్ని ఈసారి కూడా కాంగ్రెస్ పార్టీ దక్కించుకునేందుకు తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నట్టు సమాచారం. తాజాగా హరియాణా, జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు ముగియడంతో పాటు ఫలితాలు సైతం వెల్లడయ్యాయి. ఇక ప్రభుత్వా లు కొలువుదీరడం తరువాయిగా నిలుస్తోంది. ఆర్టికల్ 370 రద్దు తర్వాతే జమ్ముకశ్మీర్‌లో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించింది భారత ఎన్నికల సంఘం. ఇప్పుడు దేశ ఆర్థిక రాజధాని, సూపర్ మెట్రో సిటీ ముంబయి ఉన్న మహారాష్ట్ర, కోల్ స్టేట్ ఝార్ఖండ్ రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలను సైతం నిర్వహించేందుకు ఈసీ ప్రక్రియను వేగవంతం చేసింది.త్వరలోనే ఈ రెండు రాష్ట్రాలకు శాసనసభ ఎన్నికల నోటిఫికేషన్ ను విడుదల చేయనుంది.అక్టోబర్ 29 నుంచి నవంబర్ 3 మధ్యలో దీపావళి, ఛత్ పూజ వంటి పెద్ద పండుగలున్నాయి. దీంతో ఎన్నికలను నవంబర్ రెండు లేదా మూడో వారంలో నిర్వహిస్తే బాగుంటుందన్న అభిప్రాయంలో ఈసీ ఉన్నట్లు సమాచారం.ఈ రెండు ముఖ్యమైన పండుగల సమయంలో మహారాష్ట్రలోని బిహారీ ఓటర్లు తమ సొంత రాష్ట్రానికి, స్వస్థలాలకు వెళ్తారు. ఓటింగ్ శాతం పెంచేందుకు కృషి చేస్తున్న ఈసీ, ఎన్నికలను నవంబర్ తొలివారం తర్వాతే ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. 45 సీట్లలో బైపోల్ మహారాష్ట్ర, ఝార్ఖండ్ రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా అధిక స్థానాల్లో సీఈసీ బైపోల్స్ నిర్వహించనుందని అధికార వర్గాలు అంటున్నాయి.పలు రాష్ట్రా ల్లోని దాదాపు 45 అసెంబ్లీ నియోజక వర్గాలకు, రెండు లోక్ సభ స్థానాలకు బైపోల్స్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నాయి.ఇక పశ్చిమ బంగా ల్లోని బసిర్‌హట్ ఎంపీ, తృణమూల్ కాంగ్రెస్ నేత షేక్ నూరల్ ఇస్లాం మృతి చెందడంతో బైపోల్ జరగాల్సిన అనివార్య పరిస్థితి నెలకొంది. దీంతో దేశవ్యాప్తంగా మరో మినీ సార్వత్రిక ఎన్నికల సమరం మొదలు కానుంది. కేంద్రంలోని అధికార బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలు రాష్ట్రాలకు చెందిన స్థానిక రాజకీయ పార్టీలతో తలపడనున్నాయి.

# ఎందుకీ హైరానా?


**- 29తో ముగుస్తున్న ఈఆర్సీ పాలకమండలి పదవీకాలం**

**- ఆలోపే కీలక ప్రతిపాదనలపై ఉత్తర్వులు ఇవ్వాలని ఉబలాటం**

**- తొందరపాటు నిర్ణయాలతో అనర్థాలు**

**- ఈఆర్సీ తీరుపై ఆక్షేపణలు**

**ఎస్ఎస్ఆర్ శాస్త్రి**




సకాలంలో లభించని న్యాయం న్యాయమే కాదంటారు న్యాయ నిపుణులు. అలాగే స్పందించాల్సిన సమయంలో మౌనంగా ఉండటం కూడా తప్పిదమే! ఇప్పుడు ఈ రెండు చర్యలు తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (టీజీఈఆర్సీ)కి సరిగ్గా వర్తిస్తాయని విద్యుత్‌రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈఆర్సీ పాలకమండలి పదవీకాలం ఈనెల 29తో ముగుస్తున్నది. దానితో తమ వద్ద ఉన్న అన్ని పెండింగ్ ఫైళ్లను దుమ్ముదులిపి ఆర్డర్లు ఇచ్చేయాలని భావిస్తున్నది. దానిలో భాగంగానే విద్యుత్ సంస్థలకు చెందిన బహిరంగ విచారణలు అన్నింటినీ ఈనెల 25వ తేదీలోపు ముగించేసి, ఉత్తర్వులు ఇవ్వాలని నిర్ణయించారు. గతంలో ఏండ్ల తరబడి డిస్కంలు వార్షిక ఆదాయ అవసరాల ప్రతిపాదనల్ని (ఏఆర్ఆర్) ఈఆర్సీకి సమర్పించకున్నా, సైలెంట్‌గా ఉన్న పాలకమండలి, ఇప్పుడు మాత్రం ఆఘమేఘాల మీద పెండింగ్ ఫిర్యాదులన్నింటికీ పరిష్కారాలు చూపాలని ఉవ్విళ్లూరడం పలు సందేహాలకు తావిస్తున్నది. ఈనెల 5వ తేదీ జరిగిన రాష్ట్ర విద్యుత్ సలహా కమిటీ (పీఏసీ) సమావేశంలో ఇలాంటి తొందరపాటు నిర్ణయాలు వద్దనే అభిప్రాయాలు వ్యక్తం అయినా, ఈఆర్సీ చైర్మెన్ తన్నీరు శ్రీరంగారావు, సభ్యులు ఎమ్‌డీ మనోహరరాజు (టెక్నికల్), బండారు కృష్ణయ్య (ఫైనాన్స్) పట్టించుకోలేదు. విద్యుత్ సంస్థలు ఇచ్చిన ప్రతిపాదనల్ని చదివి అర్థం చేసుకొనే సమయం కూడా లేదనీ, అభ్యంతరాల స్వీకరణ గడువును పొడిగించాలని కోరినా%ా%అది సాధ్యం కాదని పాలకమండలి స్పష్టం చేసేసింది. దీనితో అరకొర సమాచారంతోనే నిర్ణీత గడువులోపు విద్యుత్ వినియోగదారులు తమ అభ్యంతరాలను ఈఆర్సీకి సమర్పిస్తున్నారు. ప్రస్తుత పాలకమండలి బీఆర్ఎస్ ప్రభుత్వహయాంలో ఏర్పాటు అయ్యింది. 2019 అక్టోబర్ 30న కమిషన్ చైర్మెన్‌తో పాటు ఇద్దరు సభ్యుల నియామకం జరిగింది. గతంలో ఇదే కమిషన్ ఎదుట ప్రస్తుత ముఖ్యమంత్రి, అప్పటి పీసీసీ అధ్యక్షులు ఏ రేవంత్‌రెడ్డి బహిరంగ విచారణల్లో పాల్గొని, విద్యుత్ సంస్థల్లో చైర్మెన్లు, డైరెక్టర్లుగా రిటైర్డ్ ఉద్యోగుల నియామకంతో పాటు ఈఆర్సీ పాలకమండలి ఏర్పాటు, నిర్ణయాలను కూడా తప్పుపట్టిన విషయం తెలిసిందే. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం (200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు)పై ఈఆర్సీ ఇచ్చిన ఉత్తర్వులను సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగంగానే తప్పుపట్టారు. డిస్కంలకు ప్రతినెలా ప్రభుత్వం ముందస్తుగా డబ్బు చెల్లించి, ఆ తర్వాత గృహజ్యోతి పథకాన్ని అమలు చేసుకోవాలని ఉత్తర్వులు జారీ చేశారు. దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్ అయ్యారు. గత ప్రభుత్వ వాసనలు ఇంకా అక్కడక్కడా ఉన్నాయనీ, పదేండ్లలో ఇలాంటి ఆర్డర్లు ఎందుకు ఇవ్వలేదని ఈఆర్సీని సూటిగా ప్రశ్నించారు. దీనిపై ఆ తర్వాత కమిషన్ వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. ఈఆర్సీ కార్యాలయం లక్డీకపూల్‌లోని సింగరేణి భవన్‌లో ఉండేది. విద్యుత్ నియంత్రణ్ భవన్ పేరుతో కళ్యాణ్‌నగర్‌లోని జీఎస్టీ కాలనీ సర్వే నెంబర్-145లో సొంత భవనాన్ని నిర్మించారు. అధికారికంగా ఈ భవన ప్రారంభోత్సవం కూడా జరగలేదు. హడావిడిగా కార్యాలయాన్ని సింగరేణి భవన్ నుంచి జీఎస్టీ కాలనీకి మార్చేశారు. అక్కడి నుంచే కమిషన్ కార్యాకలాపాలు నిర్వహిస్తున్నారు. కమిషన్‌కు, ప్రస్తుత ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డితో సఖ్యత లేకపోవడం వల్లే అధికారిక భవన ప్రారంభోత్సవం నిలిచిపోయిందనే ప్రచారం జరుగుతున్నది. ఇటీవల జరిగిన పీఏసీ సమావేశంలో 'తర్వాత వచ్చే కమిషన్ నిర్ణయాలు తీసుకుంటుందనీ, హడావిడిగా బహిరంగ విచారణలు నిర్వహించి, ఆర్డర్లు ఇవ్వవద్దు' అని పలువురు విద్యుత్‌రంగ నిపుణులు సూచించారు. అయినా కమిషన్ తన నిర్ణయాన్ని మార్చుకొనేందుకు సిద్ధపడలేదు. విద్యుత్ సంస్థలు నిర్ణీత గడువుకన్నా ఆలస్యంగా ఫైల్ చేసిన పిటీషన్లకు పెనాల్టీలు విధించి, వాటిని విచారణకు స్వీకరించడం చర్చనీయాంశంగా మారింది. ఇది సరైన నిర్ణయం కాదని చెప్తే, పెనాల్టీలు విధించామని సమర్థించు కొనేందుకే ఈ తరహా నిర్ణయాలు తీసుకుంటున్నారనే ప్రచారమూ జరుగుతున్నది.

# నలుగురు దౌత్యవేత్తలను బహిష్కరించిన కెనడా

న్యూఢిల్లీ: నిజ్జర్ హత్య కేసు వ్యవహారం భారత్- కెనడాల మధ్య ప్రకంపనలు రేపుతున్నాయి. ట్రూడో సర్కార్ రాజకీయ లబ్ది కోసం కయ్యానికి కాలు దువ్వినట్టే కనిపిస్తోంది.ట్రూడో సర్కార్ దుష్ట చేష్టలకు బదులుగా మోదీ సర్కార్ కూడా అదే రేంజ్‌లో రియాక్ట్ అయ్యింది. ఈ నేపథ్యంలో ఆరుగురు కెనడా దౌత్యవేత్తలను బహిష్కరించింది భారత్. మరో నాలుగు రోజుల్లో కెనడా దౌత్య వేత్తలు ఇండియా వదిలి పోవాలని ఆదేశించింది. దీంతో ఇరుదేశాల మధ్య నిజ్జర్ కేసు ముదిరిపాకాన పడింది.కెనడా ఓటు బ్యాంకు రాజకీయాలు మొదలుపెట్టేసిందా? నిజ్జర్ కేసులో భారత్‌ను దోషిగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తోందా? ఎందుకు ట్రూడో సర్కార్ అలా చేసింది? కేవలం రాజకీయ లబ్ది కోసమే ట్రూడో సర్కార్ ఈ విధంగా వ్యవహరిస్తోందా? ఖలిస్తానీలకు ట్రూడో సర్కార్ అండగా నిలుస్తోందా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి.సిక్కుల అతివాద నేత హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్య కేసు కొత్త మలుపు తిరిగింది. ఈ కేసులో ఏకంగా భారత్ హైకమిషనర్ సంజయ్‌కుమార్ వర్మను చేర్చడానికి ప్రయత్నం చేసింది ట్రూడో సర్కార్. దీనిపై భారత్ ప్రభుత్వం తీవ్రంగా మండిపడింది.ఓటుబ్యాంకు రాజకీయాల కోసం జస్టిన్ ట్రూడో నేతృత్వంలోని కెనడా ప్రభుత్వం భారత్‌ను దోషిగా చిత్రీకరించే ప్రయత్నాన్ని భారత్ తిప్పికొట్టే ప్రయత్నం చేసింది. ఈ నేపథ్యంలో కెనడా డిప్యూటీ హైకమిషనర్‌తో సహా ఆరుగురు దౌత్యవేత్తలను దేశం విడిచి వెళ్లాల్సిందిగా భారత్ ఆదేశించింది. అక్టోబరు 19 అర్ధరాత్రి 12 గంటలలోపు భారతదేశం విడిచి వెళ్లాలన్నది అందులోని ప్రధాన పాయింట్.మరోవైపు కెనడాలో ఉన్న భారత దౌత్యవేత్తలు వెనక్కి రావాల్సిందిగా ఇప్పటికే ఆదేశించింది. 1988 ఐఎఫ్ఎస్ బ్యాచ్‌కు చెందిన సంజయ్‌కుమార్ వర్మ గడిచిన రెండేళ్ల నుంచి కెనడా భారత్ హైకమిషనర్‌గా పని చేస్తున్నారు. గడిచిన మూడున్నర దశాబ్దాలుగా ఆయన వివిధ దేశాల్లో దౌత్యవేత్తగా పని చేస్తున్నారు.భారత్-కెనడా మధ్య వ్యవహారం ఆరేళ్ల నుంచి నలుగుతూనే ఉంది. భారత్ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకునేలా ట్రూడో సర్కార్ కీలక వ్యాఖ్యలు చేసింది. ఆ తర్వాత ట్రూడో మంత్రివర్గంలో కొందరు ఖలిస్తాన్ వేర్పాటు వాదులు మద్దతు పలికారు.ఈలోగా కెనడా పౌరుడైన నిజ్జర్ హత్య కేసు వెలుగులోకి వచ్చింది.

ఇందులో భారత్ ఏజెంట్ల పాత్ర ఉందని ప్రపంచ దేశాలను నమ్మబలికే ప్రయత్నం చేసింది కెనడా. ఎలాంటి ఆధారాలు చూపించ లేకపోయింది. కేవలం ఆరోపణలకే పరిమితమైంది. నిజ్జర్ కేసులో కెనడాలో ఉన్న భారత్ హైకమిషనర్ పేరు చేర్చడానికి తీవ్ర ప్రయత్నాలు చేసింది.. చేస్తోంది కూడా. రానున్న రోజులు ఇరుదేశాల మధ్య ఈ వ్యవహారం ఇంకెన్ని మలుపులు తిరుగుతుందో చూడాలి.

# భారత్ లోకి అడుగు పెట్టనున్న 6జీ...

ముంబై: వేగవంతమైన ఇంటర్నెట్ తో ప్రపంచం ఇప్పటికే ఎలా వేగంగా పనిచేస్తుందో చూస్తూనే ఉన్నాం. 3జీ, 5జీ లకు సంబంధించి భారతదేశం ఎలా పని చేసిందో ప్రపంచం మొత్తం చూసింది. ఇప్పుడు 6జీలో కూడా భారతదేశం ప్రపంచానికి కొత్త దిశను చూపబోతోంది. మన దేశ ఆర్థిక వ్యవస్థలో టెలికాం పరిశ్రమ కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. భారతదేశం కూడా మొబైల్ కనెక్షన్లలో వేగవంతమైన పెరుగుదలను చూసింది. గతంలో 900 మిలియన్లు ఉండగా, ఇప్పుడు 1,150 మిలియన్లకు పెరిగింది. ఇంటర్నెట్ విషయానికొస్తే.. 200 మిలియన్ల నుండి 950 మిలియన్లకు చేరింది. భారతదేశం 3జీ, 4జీ, 5జీలలో ఫాలోవర్‌గా ఉంది. కానీ నేడు భారతదేశం 6జీలో మాత్రం ముందంజలో ఉంది. రానున్న కాలంలో యావత్ ప్రపంచం దృష్టి మన నెట్‌వర్క్‌పైనే ఉంటుంది. దేశవ్యాప్తంగా 5జీ సేవ షురూ అయింది. ప్రపంచంలోనే ఇంత వేగంతో 5జీ నెట్‌వర్క్‌ను విడుదల చేసిన మొదటి దేశం భారతదేశం. ఇప్పుడు ప్రభుత్వం 6జీ నెట్‌వర్క్‌ను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. దీని కోసం 6జీ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయడంలో సహాయపడే అనేక విదేశీ సంస్థలు, ఇతర సంస్థలతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. అభివృద్ధి చెందిన దేశానికి 6జీ నెట్‌వర్క్ అవసరమని ప్రభుత్వం విశ్వసిస్తోంది. ఎందుకంటే ఇది సాంకేతిక విషయాలలో వారధిగా పనిచేస్తుంది. 6జీ నెట్‌వర్క్ భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదగడానికి అవసరమైన అభివృద్ధిని అందిస్తుందని టెలికాం సెక్రటరీ నీరజ్ మిట్టల్ అన్నారు.టెలికాం సెక్రటరీ నీరజ్ మిట్టల్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. దేశంలో ఇప్పటికే 5జీ టెక్నాలజీ ప్రారంభమైందన్నారు. ఇప్పుడు 6జీ నెట్‌వర్క్‌ని ప్లాన్ చేస్తున్నాం. అభివృద్ధి చెందిన దేశ హోదాను సాధించడంలో 6జీ నెట్‌వర్క్ అభివృద్ధిని ప్రోత్సహిస్తుందని ఆయన అన్నారు.6జీ నెట్‌వర్క్‌లను ప్రోత్సహించడానికి ప్రభుత్వం 150 ఏళ్ల టెలిగ్రాఫ్ చట్టాన్ని కొత్త టెలికమ్యూనికేషన్ చట్టంగా మార్చింది. ఇందులో, ప్రభుత్వం అనేక పెద్ద మార్పులను చేసింది. ఇది టెలికాం ఆపరేటర్లు తమ నెట్‌వర్క్‌ను విస్తరించడంలో గొప్పగా సహాయపడుతుంది. కొత్త ఆవిష్కరణలు 6జీ టెక్నాలజీని ప్రోత్సహించడంలో సహాయపడతాయి. దేశంలోని చాలా నగరాల్లో 5జీ నెట్‌వర్క్ అందుబాటులోకి వచ్చింది. గ్రామాలు, గ్రామాలకు అందించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 6జీ నెట్‌వర్క్ ఆవిష్కరణకు ప్రభుత్వం పెద్ద ఎత్తున సన్నాహాలు ప్రారంభించింది. టెలికమ్యూనికేషన్ రంగంలో ముందున్న దేశం రానున్న కాలంలో అభివృద్ధి చెందిన దేశంగా ఎదగగలదని ప్రభుత్వం విశ్వసిస్తోంది. వేగవంతమైన ఇంటర్నెట్‌కు ఫేమస్ అవుతున్న 5జీ కంటే రాబోయే 6జీ 100 రెట్లు వేగంగా ఉంటుంది. కేవలం ఒక సెకనులో 1టెరా బైట్ ఫైల్‌ను డౌన్‌లోడ్ చేయగలం. 6జీ నెట్‌వర్క్‌లో 1000000 ఓఎజూబ వేగం అందుబాటులో ఉంటుంది. 6జీ ప్రారంభించిన 2 సంవత్సరాలలో సుమారు 290 మిలియన్ల మంది ప్రజలు ఈ వైర్‌లెస్ టెక్నాలజీకి కనెక్ట్ కావచ్చని ఓ సర్వే అంచనా వేసింది. 6జీ సేవలను 2029 సంవత్సరంలో అధికారికంగా ప్రారంభించవచ్చు. ప్రజలు ఈ కొత్త టెలికమ్యూనికేషన్ టెక్నాలజీని చాలా వేగంగా జనాలు స్వీకరిస్తారని నివేదికలో పేర్కొన్నారు. 2030 చివరి నాటికి ప్రపంచవ్యాప్తంగా 290 మిలియన్ల 6జీ కనెక్షన్లు రానున్నాయి. హై-ఫ్రీక్వెన్సీ స్పెక్ట్రమ్, నెట్‌వర్క్ జోక్యంతో టెలికాం కంపెనీలు ఎలాంటి అంతరాయం లేకుండా 6జీ టెక్నాలజీని ప్రారంభించేందుకు ఇప్పుడే సన్నాహాలు ప్రారంభించాలని నివేదిక హెచ్చరించింది.

## అందుబాటులోకి రాజమార్గ్ యాత్ర... యాప్

న్యూఢిల్లీ: సాధారణంగా మనం ఏదైనా తెలియని ప్రాంతానికి వెళ్లేటప్పుడు.. రూట్ కోసం గూగుల్ మ్యాప్ ఉపయోగిస్తుంటాం. అయితే.. ఒక్కోసారి అది కూడా సరైన దారి చూపకపోవచ్చు. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతుంటారు. ఈ సమస్యను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం సరికొత్త యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఆ యాప్ ఏమిటి? ఫీచర్లు ఏమిటి? అనే వివరాలను ఈ కథనంలో తెలుసుకుందాం. హైవే యాత్ర యాప్ అనేది నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్‌ఏఐ) చే అభివృద్ధి చేయబడిన ఒక ఇంటిగ్రేటెడ్ మొబైల్ అప్లికేషన్. ఈ యాప్ జాతీయ రహదారులపై ప్రయాణించే వ్యక్తుల కోసం ఉద్దేశించబడింది. నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్‌ఏఐ) జాతీయ రహదారులపై ప్రయాణించే వారికి మెరుగైన సేవలను అందించాలనే లక్ష్యంతో "రాజ్‌మార్గ్ యాత్ర" పేరుతో ఈ యాప్‌ను ప్రారంభించింది. 'సిటిజన్–సెంట్రిక్ యూనిఫైడ్ మొబైల్ అప్లికేషన్'ని రూపొందించే ప్రయత్నంలో భాగంగా దీనిని తీసుకొచ్చినట్లు నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా తెలిపింది. ఈ యాప్ ద్వారా వాహనదారులు రోడ్లకు సంబంధించిన సమాచారాన్ని చాలా సులభంగా పొందవచ్చు. నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియాలకు సంబంధించిన సమస్యలపై కూడా ఫిర్యాదులు చేయవచ్చు. ప్రస్తుతం ఈ యాప్ హిందీ, ఇంగ్లీష్ భాషల్లో అందుబాటులో ఉంది. ఆండ్రాయిడ్, ఐఓఎస్ వినియోగదారులు ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ యాప్ వినియోగదారులకు వారి ప్రయాణ మార్గంలో జాతీయ రహదారులు, టోల్ ప్లాజాలు, పెట్రోల్ పంపులు, ఆసుపత్రులు, హోటళ్లు, ఇతర ముఖ్యమైన సౌకర్యాల గురించి సమాచారాన్ని అందిస్తుంది. ఈ సమాచారం వినియోగదారులు వారి ప్రయాణాన్ని ప్లాన్ చేసుకోవడంలో.. ఏవైనా అవాంతరాలు ఎదురైతే వాటిని సిద్ధం చేయడంలో సహాయపడుతుంది. ఉదాహరణకు, ఢిల్లీ నుండి ముంబైకి ప్రయాణించే వినియోగదారు యాప్‌ని ఉపయోగించి తన ప్రయాణ మార్గంలోని అన్ని జాతీయ రహదారులు, టోల్ ప్లాజాలు, పెట్రోల్ పంపుల జాబితాను చూడవచ్చు. యాప్‌ని ఉపయోగించి సమీపంలోని ఆసుపత్రులు, హోటళ్ల గురించిన సమాచారాన్ని కూడా పొందవచ్చు. యాప్ వినియోగదారులకు వారి ప్రయాణ మార్గంలో వాతావరణ పరిస్థితుల గురించి తాజా సమాచారాన్ని అందిస్తుంది. ఏదైనా సాధ్యమయ్యే వాతావరణ పరిస్థితుల కోసం సిద్ధంగా ఉండటానికి ఈ సమాచారం వినియోగదారులకు సహాయపడుతుంది. ఉదాహరణకు, ఉత్తర భారతదేశంలో శీతాకాలంలో ప్రయాణించే వినియోగదారు యాప్‌ని ఉపయోగించి తన ప్రయాణ మార్గంలో మంచు కురిసే పరిస్థితులను చెక్ చేయవచ్చు. యాప్ అతివేగం గురించి వినియోగదారులను హెచ్చరిస్తుంది. ఇది ప్రమాదాలను నివారించడంలో సహాయపడుతుంది. యాప్ వినియోగదారులకు వారి ప్రస్తుత వాహన వేగం, వారి ప్రయాణ మార్గంలో స్పీడ్ లిమిట్ మధ్య వ్యత్యాసాన్ని చూపుతుంది. ఉదాహరణకు, పోస్ట్ చేయబడిన వేగ పరిమితి గంటకు 80 కిలోమీటర్లతో హైవేపై ప్రయాణిస్తున్న వినియోగదారు గంటకు 80 కిలోమీటర్ల కంటే ఎక్కువ వేగంతో డ్రైవింగ్ చేస్తే యాప్ తెలియజేస్తుంది. జాతీయ రహదారులకు సంబంధించిన ఏవైనా సమస్యలను నివేదించే సదుపాయాన్ని యాప్ వినియోగదారులకు అందిస్తుంది. వినియోగదారులు యాప్‌ని ఉపయోగించి ఫోటోలు, వీడియోలను అప్‌లోడ్ చేయవచ్చు. వారి ఫిర్యాదుల కోసం వారు ట్రాకింగ్ నంబర్‌ను పొందవచ్చు. ఉదాహరణకు, విరిగిన టోల్ ప్లాజా గురించి నివేదించాలనుకునే వినియోగదారు యాప్‌ని ఉపయోగించి అలా చేయవచ్చు. వినియోగదారు ఫోటోలు, వీడియోలను అప్‌లోడ్ చేయవచ్చు. తన ఫిర్యాదు కోసం ట్రాకింగ్ నంబర్‌ను పొందవచ్చు. యాప్ వినియోగదారులు వారి ఫాస్టాగ్‌ని రీఛార్జ్ చేయడానికి, నెలవారీ పాస్‌లను కొనుగోలు చేయడానికి, ఇతర సంబంధిత బ్యాంకింగ్ సేవలను యాక్సెస్ చేయడానికి ఉపయోగపడుతుంది. ఇది వినియోగదారులకు నగదు రహిత ప్రయాణాన్ని సులభతరం చేస్తుంది. ఉదాహరణకు, తన ఫాస్టాగ్‌ని రీఛార్జ్ చేయాలనుకునే వినియోగదారు యాప్‌ని ఉపయోగించి అలా చేయవచ్చు. వినియోగదారు తన బ్యాంక్ ఖాతాను యాప్‌కి లింక్ చేయాలి. దీంతో ఫాస్టాగ్‌ని తక్షణమే రీఛార్జ్ చేయవచ్చు

## పట్టణ స్థాయిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కార వేగాన్ని పెంచాలి



**– ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి**

**– శనివారం నాటికి మండల, గ్రామ వారీగా ఇందిరమ్మ ఇండ్ల పట్టాల జాబితా సిద్ధం చేయాలి**

**– ఇందిరమ్మ ఇండ్లు పూర్తయిన చోట లబ్ధిదారుల ఎంపికను పూర్తి చేయాలి**

**– జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశం**

నల్గొండ కలెక్టరేట్: గ్రామీణ స్థాయిలో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారం బాగున్నప్పటికీ, పట్టణస్థాయిలో దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని ఈ విషయంలో మున్సిపల్ కమిషనర్లు, ఆర్డీవోలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. సోమవారం ఆయన ఎల్ ఆర్ ఎస్, ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల గుర్తింపు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు, తదితర అంశాలపై ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు తదితరులతో టెలికాన్ఫరేన్స్ నిర్వహించారు. కొండమల్లేపల్లి వంటి గ్రామీణ మండలంలో గత వారం వెయ్యి ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని, వారిని స్ఫూర్తిగా తీసుకొని మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో దరఖాస్తుల పరిష్కార వేగం పెంచాలని, వీటి విషయంలో నిర్లక్ష్యం చూపిస్తే సహించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు. ఇరిగేషన్, రెవిన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులు అందరూ సమన్వయంతో ఒక చోట కూర్చొని దరఖాస్తుల పరిష్కారాన్ని పూర్తి చేయాలని చెప్పారు. 2014 కు ముందు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు ఇచ్చి బ్యాంకుల్లో మార్టి గేజ్ లో ఉండి రిలీజ్ అయిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల లబ్ధిదారుల జాబితాను మండలాలు, గ్రామాల వారిగా శనివారం లోపు తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ, మున్సిపాలిటీ వార్డుల వారిగా ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తయిన చోట పారదర్శకంగా లబ్ధిదారుల గుర్తింపు పూర్తిచేయాలని, 10 రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి కావాలని అన్నారు. తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, వర్షాలకు దాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షం వస్తే తక్షణమే టార్పాలిన్లు కప్పాలని, ఎట్టి పరిస్థితులలో వర్షానికి ధాన్యం తడవకూడదని ఈ విషయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలు పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని, ధాన్యం లారీలో లోడ్ అయ్యే వరకు రైతులు అక్కడే ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ధరణి దరఖాస్తులను పూర్తి చేయాలని, ప్రత్యేకించి తిరుమలగిరి సాగర్ లో చేపట్టిన పైలట్ ప్రాజెక్టు కింద సర్వే, సబ్ డివిజన్ రికార్డ్ వంటి పనులనుంటిని నవంబర్ 15 లోపు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, నల్గొండ ఇంచార్జ్ ఆర్డిఓ శ్రీదేవి, దేవరకొండ ఆర్డిఓ శ్రీరాములు, చండూర్ ఆర్డీవో సుబ్రహ్మణ్యం, నల్గొండ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, తదితరులు ఈ టెలికాన్ఫెరెన్స్ లో మాట్లాడారు.

## ఢిల్లీలో దీపావళి క్రాకర్స్ బ్యాన్

న్యూఢిల్లీ: ఏటా అక్టోబర్– నవంబర్ వస్తే చాలు. దేశమంతటా వాతావరణం ఒకలా ఉంటుంది. దేశ రాజధాని దిల్లీలో మాత్రం మరోలా ఉంటుంది. జాతీయ స్థాయిలోనే అత్యధిక స్థాయిలో పొల్యూషన్ ఉండే దిల్లీలో ఈసారి పండక్కి ముందే ప్రభుత్వం కఠిన ఆంక్షలు విధించింది.

దసరా పండుగ అయిపోయింది. ఇప్పుడు చిన్నా పెద్దా సహా అందరి దృష్టి దీపావళిపైనే ఉంది. మరో రెండు, మూడు రోజుల్లో టపాసుల షాపులు జోరుగా అమ్మకాలు ప్రారంభించనున్నాయి. అయితే ఊహించని రీతిలో ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు ప్రారంభించింది. దీపావళికి టపాసులు ఎవరూ కాల్చొద్దని సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. అసలు టసాసుల షాపులు సైతం పెట్టొకూదం టూ ఆర్డర్స్ పాస్ చేసింది. ఫలితంగా ఈ దీపావళిని కొవ్వొత్తులతో జరుపుకోవాలని దిల్లీ ప్రభుత్వం సూచించింది. ఇదా ఎందుకు చేస్తుందని అనుకుంటున్నారా. నానాటికీ పెరిగిపోతున్న వాయు కాలుష్యాన్ని కాస్త తగ్గించేందుకు దిల్లీ సర్కార్ కదిలింది. సహజంగా దీపావళికి వారం రోజుల ముందు దిల్లీలో ఉండే వాతావరణ పరిస్థితులు ఈసారి 15 రోజుల ముందే కనిపిస్తున్నాయి. రెండు రోజులుగా క్రమంగా పెరుగుతూ వస్తోంది. దిల్లీలో వాయి కాలుష్యం అక్టోబర్ 14 నాటికే విజృంభిస్తోంది. ఇలాంటి సమయంలో దీపావళికి టపాసులు కాల్చితే అసలు దిల్లీ మహానగరం వ్యాప్తంగా పీల్చుకునేందుకు గాలే ఉండదు. అందుకే ఈసారి టపాకాయలు ఎవరూ కాల్చొద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. 2025, జనవరి ఒకటో తేదీ వరకు దిల్లీలో టపాసులు తయారు చేయటం, నిల్వ చేయటం, అమ్మటంపై నిషేధం విధించింది. ఎవరైనా నిబంధనలు ఉల్లఘిస్తే తీవ్రమైన చర్యలు తీసుకుంటామని ఢిల్లీ పర్యావరణ మంత్రి గోపాల్ రాయ్ హెచ్చరించారు. వాళ్లకు భారీ జరిమానా సైతం విధిస్తామని హెచ్చరించారు.


## ధాన్యం సేకరణపై కంట్రోల్ రూమ్ బాగా పనిచేయాలి

**– సమస్యపై నేరుగా ఫిర్యాదు చేయవచ్చు: కలెక్టర్ నారాయణ రెడ్డి**



నల్గొండ కలెక్టరేట్: ఈ వానాకాలం ధాన్యం సేకరణ పై ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ బాగా పని చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. సోమవారం ఆయన వానకాలం ధాన్యం సేకరణ కు సంబంధించి సమాచారం, ఫిర్యాదుల స్వీకరణకు ఉద్దేశించి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ ను ప్రారంభించారు. ఈ వానాకాలం ధాన్యం కొనుగోలు లో ఏవైనా సమస్యలు తలెత్తిన రైతులు లేదా ఇతరులు ఈ కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన, 24 గంటలు పని చేసే ఫోన్ నెంబర్ 9963407064 నంబర్ కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్ ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటలకు పని చేసే విధంగా రెండు విడతలలో విధులు నిర్వహించేలా సిబ్బందిని నియమించడం జరిగిందని, ఈ కంట్రోల్ రూమ్ లో వ్యవసాయ, మార్కెటింగ్, పౌరసరఫరాలు, రెవెన్యూ తదితర శాఖలకు సంబంధించిన సిబ్బంది పని చేస్తారని స్పష్టం చేశారు. ముఖ్యంగా కొనుగోలు కేంద్రాలలో ఏదైనా ఇబ్బందులు ఏర్పడిన, లేదా ఎక్కడైనా ధాన్యం కొనుగోలు జరగకపోయినా వెంటనే కంట్రోల్ రూమ్ కి ఫోన్ చేసి తెలియజేయవచ్చని, సంబంధిత అధికారులతో ఆ సమస్యను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు. అదేవిధంగా రాష్ట్రస్థాయిలో సైతం ధాన్యం సేకరణ, కొనుగోలు కు సంబంధించి ఫిర్యాదుల స్వీకరణకు రాష్ట్రస్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, రాష్ట్రస్థాయి కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1 9 6 7 లేదా 180042500333 నంబర్ కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని ఆయన స్పష్టం చేశారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, డీఎస్ఓ వెంకటేశ్వర్లు ఉన్నారు.

## 5 ఏళ్లలో టాటా గ్రూపు నుంచి 5 లక్షల ఉద్యోగాలు



దిల్లీ: రాబోయే ఐదేళ్లలో తయారీ రంగంలో టాటా గ్రూపు 5 లక్షల ఉద్యోగాలు సృష్టించబోతోందని ఆ గ్రూప్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ తెలిపారు.

సెమీ కండక్టర్, ఎలక్ట్రిక్ వెహికల్, బ్యాటరీ, సంబంధిత రంగాల్లో ఈ ఉద్యోగాలు రానున్నాయని చెప్పారు. ఇండియన్ ఫౌండేషన్ ఫర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ సింపోజియంలో ఈమేరకు మంగళవారం ఆయన మాట్లాడారు. తయారీరంగంలో పెద్దఎత్తున ఉద్యోగ సృష్టి జరగకుండా అభివృద్ధి చెందిన దేశంగా మారడం అంత సులువు కాదని చెప్పారు. సెమీ కండక్టర్, ప్రెసిషన్ మానుఫాక్చరింగ్, అసెంబ్లీ, ఎలక్ట్రిక్ వెహికల్, బ్యాటరీలు, సంబంధిత రంగాల్లో టాటా గ్రూపు పెట్టుబడులు రాబోయే ఐదేళ్లలో ఐదు లక్షల ఉద్యోగాలు సృష్టించబోతోందని చంద్రశేఖరన్ అన్నారు. అస్సాంలోని సెమీ కండక్టర్ ప్లాంట్, ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీలకు సంబంధించి పలు ప్లాంట్లను ఏర్పాటుచేస్తున్నట్లు ఈసందర్భంగా ప్రస్తావించారు. ఈ ప్లాంట్ల వల్ల పర్యావరణ వ్యవస్థలో మరిన్ని చిన్నచిన్న పరిశ్రమలు సైతం ఏర్పాటుకానున్నాయని చెప్పారు. తయారీ రంగంలో ఈ స్థాయిలో ఉద్యోగాల కల్పన జరగాలంటే ప్రభుత్వ సహకారం కూడా అవసరమని పేర్కొన్నారు. సెమీ కండక్టర్ వంటి తయారీ రంగాల్లో వచ్చే ప్రతీ ఉద్యోగానికి పరోక్షంగా 8–10 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని చంద్రశేఖరన్ అన్నారు.

## తక్షణమే ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయాలి

**– 16న మండలాలకు వెళ్లి పర్యవేక్షించాలి : కలెక్టర్ నారాయణరెడ్డి**




నల్గొండ కలెక్టరేట్: ఇందిరమ్మ కమిటీలను మంగళవారం లోగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం వివిధ అంశాలపై జిల్లా అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామస్థాయిలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి చైర్మన్ గా, స్వయం సహాయక మహిళ సంఘాల నుండి ఇద్దరు, ఎస్సి, ఎస్టీ, బీసీ, ఇతరుల నుండి ముగ్గురు, కన్వీనర్ గా గ్రామ పంచాయతీ కార్యదర్శి తో గ్రామస్థాయిలో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే మున్సిపల్ పట్టణ స్థాయిలో వార్డ్ కౌన్సిలర్ లేదా ప్రత్యేక అధికారి చైర్మన్ గా, స్వయం సహాయక మహిళా సంఘాల నుండి ఇద్దరు, ఎస్సి, ఎస్టీ, బీసీ, ఇతరుల నుండి 3, వార్డు అధికారి కన్వీనర్ గా ఉండేలా వార్డు కమిటీలను ఏర్పాటు చేయాలని, ఈ మొత్తం ప్రక్రియ మంగళవారం నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. గతంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు ఇచ్చి బ్యాంకు మార్టి గేజ్ నుండి రిలీజ్ ఆయన పట్టాలను మండలాలు, గ్రామాల వారిగా జాబితా రూపొందించి సిద్ధంగా ఉంచాలని చెప్పారు. పది రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి కావాలన్నారు. ఈ విషయంపై మండల ప్రత్యేక అధికారులు ఈ నెల 16 న మండలాలకు వెళ్లి పర్యవేక్షించాలని చెప్పారు. జిల్లాలో తక్షణమే నిర్దేశించిన చోట ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఆదేశించారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తయిన చోట లబ్ధిదారుల జాబితాను పారదర్శకంగా రూపొందించాలని చెప్పారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులన్నింటిని వెంటనే పరిష్కరించాలని, ఫిర్యాదులు పెండింగ్ లో ఉంచవద్దని తెలిపారు. మొత్తం 34 మంది ఫిర్యాదులుదారులు వారి ఫిర్యాదులను సమర్పించగా అందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 24, ఇతర శాఖలకు సంబంధించి 10 ఫిర్యాదులు ఉన్నాయి. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

## అర్హులైన పేదల ఇళ్ల స్థలాలకు పట్టాలు పంపిణీ చేయాలి..

**– మాపై తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకొవాలి**

**– కొత్తపల్లి శివకుమార్ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి..**



సూర్యాపేట కలెక్టరేట్..: జిల్లా కేంద్రంలోని కుడ కుడ లో నివసిస్తున్న పేదల ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని, మాపై మా పార్టీపై పనిగట్టుకొని కొందరు కిరాయి వ్యక్తులు, వారి వెనుక ఉండి నడిపిస్తున్న రాజకీయ నాయకులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ప్రజావాణి లో కలెక్టర్ కి సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుండి నిలువ నీడలేని నిరుపేదలకు మా పార్టీ ఆధ్వర్యంలో ఇంటి స్థలాల కోసం గుడిసెలేసి అనేక నిర్బంధాలు, కేసులు ఎదుర్కొని పోరాటం చేస్తుంటే 2022లో కొందరు గత అధికార పార్టీ నాయకులు మాపై, మహిళలపై దాడులు చేయించి పేదలకు ఇంటి స్థలాలు రాకుండా అడ్డుకున్నారు అన్నారు. ఈ ప్రభుత్వ భూమిని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి రెడ్డి కమిటీ హాల్ కు రాస్తే నోరు విప్పని వారు, తిరిగి అదే భూమిలో పేదల గుడిసెలు వేసుకొని జీవిస్తుంటే వారికి ఇంటి పట్టాలు వస్తాయి అనే ఉద్దేశం తోటి కొందరు రాకుండా అడ్డుకునేందుకు అనేక ప్రయత్నాలు చేస్తూ మా మీద మా పార్టీ మీద చెడు ప్రచారం చేస్తున్నారు అన్నారు. ఈ విషయమై ఎంక్వయిరీ చేయించి మా పైన చెడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా యుద్ధ ప్రాతిపదికన ఎంక్వయిరీ చేయించి అర్హులైన పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని కలెక్టర్ గారిని కోరడం జరిగింది. కలెక్టర్ గారు స్పందించి చెడు ప్రచారం చేసే వారి పైన చర్యలు తీసుకుంటామని, త్వరలోనే అర్హులైన వారికి పట్టాలిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ పట్టణ కార్యదర్శి ఎస్కె గులాం హుస్సేన్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఎస్కే సయ్యద్ హుస్సేన్, పార్టీ డివిజన్ నాయకులు పిడమర్తి లింగయ్య, ఎస్కే. సయ్యద్, పిఓడబ్ల్యు జిల్లా కోశాధికారి జయమ్మ, సహాయ కార్యదర్శి సంతోషి, పద్మ, గౌరమ్మ, పద్మ, మోహన్, అంజయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## హిందు దేవాలయాల ధ్వంసం వెనక దాగి ఉన్న కుట్రను వెలికితీయాలి

**విశ్వహిందూ పరిషత్ అధికార ప్రతినిధి పగుడాకుల బాలస్వామి**

హైదరాబాద్: భాగ్యనగర్ లోని హిందూ దేవాలయాల ధ్వంసం వెనక భారీ కుట్ర దాగి ఉన్నదని విశ్వహిందూ పరిషత్ అధికార ప్రతినిధి పగుడాకుల బాలస్వామి అనుమానం వ్యక్తం చేశారు. గత కొద్దిరోజులుగా భాగ్యనగర్ లోని హిందూ దేవాలయాలను కొందరు దుండగులు ధ్వంసం చేస్తున్నారు. మత సామరస్యాన్ని దెబ్బతీయడానికే ఇలాంటి కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. సంతోష్ నగర్ రక్షపురంలోని అమ్మవారి దేవాలయాన్ని ఇద్దరు ఇతర మతస్థులకు అకారణంగా ధ్వంసం చేశారు. కానీ పోలీసులు ఆ దుండగులకు మతిస్థిమితం లేదని కేసును నిర్వీర్యం చేశారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో కూడా దుర్గామాత విగ్రహం ధ్వంసం చేస్తే మతిస్థిమితం లేని వ్యక్తిని చూపిస్తున్నారు.

సికింద్రాబాద్ కుమ్మరిగూడలోని ముత్యాలమ్మ అమ్మవారి దేవాలయం ధ్వంసం చేయడం చూస్తే... భాగ్యనగర్లో పెద్ద కుట్ర దాగి ఉన్నదని వెంటనే నిఘా సంస్థలు ఆ కుట్ర వెనకాల ఏ శక్తి ఉన్నదో వెంటనే గుర్తించాలని బాలస్వామి డిమాండ్ చేశారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**